
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 252 | గురువారం 07-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-


## వంద జన్మలెత్తినా తెలంగాణలో

# బిజెపి రాదు





- తెలంగాణ ప్రజలు తెలివైనోళ్లు
- చేతనైతే గ్యాస్ సిలిండర్ ధర తగ్గించండి
- ప్రజా సమస్యలపై అవగాహన లేని బిజెపి
- పాదిల వెంకట్ ధ్వజం







హైదరాబాద్ /సామాజిక తెలంగాణ పొలిటికల్ బ్యూరో

పశ్చిమ బెంగాల్ అస్సాం రాష్ట్రాలలో గెలిచిన విధంగా తెలంగాణలో కూడా తాము అధికారంలోకి వస్తావని బిజెపి నాయకులు ప్రగల్బాలు పలుకుతున్నారని వంద జన్మలు ఎత్తిన తెలంగాణలో బిజెపి గెలిచే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొదిల వెంకట్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో మమత బెనర్జీ స్వయంకృపరాధంతో ఓడిపోయిందే తప్ప బిజెపి ని ప్రజలు నమ్మి అక్కడ ఓటెయ్యలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని కమ్యూనిస్టులను నాశనం చేసిన త్రుణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఈ గతి పట్టడానికి కారణం మమతా బెనర్జీ నియంతృత్వం పోకడలే కారణం కానీ బిజెపి మీద నమ్మకంతో ప్రజలు ఓటే వేయలేదని ఆయన ఉదహరించారు. ఈ దేశంలో ప్రజల కొరకు పోరాడిన పార్టీ స్వతంత్ర

-మిగతా 2 లో



## రేషన్‌షాపుల ద్వారా జొన్న,

# మక్కల పంపిణీ

- తక్కువ ధరకు లబ్దిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆలోచన
- పేదలకు పౌష్టికాహారం.. మధ్యవర్తుల దందాకు చెక్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్

రైతుల నుంచి మక్కజొన్న, జొన్న పంటను సేకరించి, రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేసే ఆలోచన చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. తద్వారా ఆ పంటలు పండిస్తున్న రైతులకు భరోసా కల్పిస్తామన్నారు. సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకు

-మిగతా 2 లో

## ప్రజా పాలన - ప్రభుత్వ ప్రణాళిక కార్యక్రమంలో

# అందరు భాగస్వాములు కావాలి..

- రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది... రైతు ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం.
- చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి.



ఇబ్రహీంపట్నం/సామాజిక తెలంగాణ న్యూస్/మే 06

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఉదయం బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో రైతు వారం సందర్భంగా ప్రభుత్వ పథకాలు వాటి అమలు గురుంచి అవగాహన కార్యక్రమశీ ఏర్పాటు చేసిన పాలకవర్గం...అనంతరం ఉత్తమ పండ్ల రైతులను గుర్తించి అభినందించిన పాలకవర్గం. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో వారిని అందుకోవడంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు...రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు...రైతులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి రైతుల మద్దతు ఉందని అన్నారు..సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే

-మిగతా 2 లో





## కేరళ సీఎం

# ఎవరు?

- ఢిల్లీలో కాంగ్రెస్ మంతనాలు
- కీలక నేతలతో అధిష్ఠానం వరుస భేటీలు..
- మల్లికార్జున ఖర్గేతో సమావేశమైన రమేష్ చెన్నితల.. వీడీ సతీషన్
- రేసులో రమేష్ చెన్నితల, వీడీ సతీషన్, కేసీ వేణుగోపాల్ పేర్లు
- కేరళ సీఎం ఎంపికపై కొనసాగుతున్న సందిగ్ధత
- నేడు సీఎల్పీ సమావేశం.. శాసనపక్ష నేత ఎంపిక

న్యూఢిల్లీ,

కేరళ సీఎం ఎవరు.. అన్నదానిపై ఉత్కంఠ నెలకొన్నది. కేరళలో యూడీఎఫ్ కూటమి భారీ విక్టరీ సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎంపికపై దేశ రాజధాని ఢిల్లీలో మంతనాలు కొనసాగుతూనే ఉన్నాయి. సీఎం ఎవరికి ఇవ్వాలన్న దానిపై అధిష్ఠానం వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ మేరకు బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితల, వీడీ సతీషన్ భేటీ అయ్యారు. అయితే, సీఎం రేసులో వీడీ సతీషన్, రమేష్ చెన్నితల, కేసీ వేణుగోపాల్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. రేసులో రమేష్ చెన్నితల.. వీడీ సతీషన్.. కేసీ వేణుగోపాల్ పేర్లు కేరళ అసెంబ్లీ ఎన్నికలలో యూడీఎఫ్ నాయకత్వంలోని భారీ విజయం సాధించింది. ఇప్పుడు కొత్త ముఖ్యమంత్రి ఎంపిక ప్రక్రియ ఢిల్లీ వేదిక అయ్యింది.

-మిగతా 2 లో

## మెట్రోలో కేంద్రం

# భాగస్వామి కావాలి

### ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టండి

- కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విన్నతి
- డీపీఆర్‌ను సమర్పించామని వివరణ
- ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ కోసమే ప్రభుత్వ ఆధీనంలో ఫేజ్ 1




హైదరాబాద్

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం తెలపాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2 సమగ్ర ప్రజాలికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో

-మిగతా 2 లో





## విజయ్‌కు తమిళ

# గవర్నర్ షాక్

- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత

చెన్నై,

టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పడే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల

-మిగతా 2 లో

వంద జన్మలెత్తినా తెలంగాణలో

# బిజెపి రాదు

మొదటి తరువాయి

సమరంలో స్వతంత్ర సాధించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని భవిష్యత్తు తరతరాలకు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ఈ దేశ అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. తెలంగాణలో తాము అతి త్వరలో అధికారంలోకి వస్తామని చోటామోటా నాయకుల దగ్గర నుండి కేంద్ర మంత్రుల దాకా పలుకుతున్న పలుకుల తీరు హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో వచ్చే 20 ఏళ్ల దాకా పరిపాలించడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది సస్యశ్యామలం అవుతుందని ఆయన అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఓటర్లు మొత్తం బిజెపికి ఓటేసినందున 8 పార్లమెంటు సీట్లు గెలిచారే తప్ప మీ సొంత బలంతో గెలిచే సీట్లు ఎన్ని ఉంటాయో ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన అన్నారు. విద్వేషాలతో ప్రజల ను రెచ్చగొడుతూ ప్రజల్ని మభ్యపెడుతున్న వీరికి ప్రజా సమస్యలపై అవగాహన గాని పోరాడే పటిమ గాని ఉందా అని ఆయన ప్రశ్నించారు. కేవలం దేవుళ్ళ పేరు చెప్పుకొని పబ్బం గడుపుకునే ఈ నాయకులు పేద ప్రజలకు మధ్యతరగతి యువకులకు ఏమి చేస్తారో చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడానికి ఎన్నో వాగ్దానాలు చేశారని ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షలు నిరుద్యోగులకు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు నల్లధనం తీసుకొస్తానన్న మాటలు 15 ఏళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా తీసుకొచ్చిన పాపా న పోలేదని వెంకట్ ధ్వజమెత్తారు. పేదలంటే ప్రేమ లేదు నిరుద్యోగులు అంటే చులకన భావంతో ఉన్న బిజెపి నాయకులకు తెలంగాణలో ఇప్పుడు ఉన్న ఎనిమిది మంది శాసనసభ్యులకు మించి ఒక్కరు కూడా ఎక్కువ గెలిచేయడానికి అవకాశాలు లేవని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని పోటీ చేయడానికి ఉవిల్లు రుతున్నారని వెంకట్ ఆరోపించారు.

హిందువుల ఉద్ధరించే వారము మేము అని చెప్తున్నా బిజెపి నాయకులు అదదే హిందువుల మీద 450 రూపాయలకు ఉన్న సిలిండర్ ధర ఈరోజు వెయ్యి రూపాయలు ఏవిధంగా అయిందో చెప్పాలన్నారు. ఇదేనా హిందువులకు మీరు చేసే మేలు అని ఆయన ప్రశ్నించారు. జీఎస్టీ పేరు చెప్పి పసిపిల్లలు తాగే పాల మీద కూడా పన్ను వసూలు చేస్తున్న మీరు పేదవాళ్ళకి మధ్యతరగతి వాళ్ళకి ఏ విధమైన మేలు చేస్తున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని బిజెపి నాయకులకు వెంకట్ హితవుపలికారు.

ప్రజా పాలన - ప్రభుత్వ ప్రణాళిక కార్యక్రమంలో

# అందరు భాగస్వాములు కావాలి..

మొదటి తరువాయి

దక్కుతుందని తెలిపారు....దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకుందని అన్నారు..గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మండిపడ్డారు..రైతు బరోసా ద్వారా విడతల వారీగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు...రైతు అభివృద్ధి సంక్షేమం కోసమే కృషి చేస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి...సభ్యులు బండి మధుసూదన్ రావు...మచ్చేందర్ రెడ్డి...రఘుపతి రెడ్డి...నర్సింహా...అంజయ్య తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్...తో పాటు అధికారులు సిబ్బంది...మార్కెట్ కి వచ్చే రైతులు పాల్గొన్నారు

# మెట్రోలో కేంద్రం భాగస్వామి కావాలి

మొదటి తరువాయి

ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశంతోనే మెట్రో ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ సులభమవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్టును భారత ప్రభుత్వం - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ -- భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3 గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-3 కి సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

మొదటి తరువాయి

బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవికే వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రేషన్‌షాపుల ద్వారా జొన్న, మక్కల పంపిణీ



మొదటి తరువాయి

న్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేశారు.

మధ్యవర్తుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేస్తామని తెలిపారు. 'ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపోకూడదు. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం వల్ల కేవలం సామాన్యులకే కాకుండా సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షోభంలో ఉన్న పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు పౌల్ట్రీ రైతులకు అవసరమైన మేరకు కూడా సరఫరా చేయాలని ఆదేశించారు.

# కేరళ సీఎం ఎవరు?




మొదటి తరువాయి

140 స్థానాలు ఉన్న కేరళ అసెంబ్లీలో యూడీఎఫ్ కూటమి 102 స్థానాలను గెలిచి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీని సాధించింది. అయితే, కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలనలో ప్రస్తుతం ముగ్గురు ప్రధాన నేతల పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులో అడ్వకేట్ వీడీ సతీషన్ ప్రతిపక్ష నేతగా పార్టీని విజయపథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. కూటమిలోని ముస్లిం లీగ్ మిత్రపక్షాల మద్దతు కూడా ఈయనకు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది.

ఇక రెండో సీనియర్ నేత అయితే మాజీ మంత్రి రమేష్ చెన్నితల పార్టీ కష్టకాలంలో ఉన్నవేళ అండగా నిలిచిన వ్యక్తి. ఢిల్లీలో ఇవాళ ఈయన మల్లికార్జున ఖర్గేతో మంతనాలు జరపడం ప్రాధాన్యం సంతరించుకున్నది. ఇతని పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. అలాగే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు వినిపిస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత, లోకసభ పక్ష నేత రాహుల్ గాంధీకి కేసీ వేణుగోపాల్ అత్యంత సన్నిహితుడు. జాతీయ రాజకీయాలలో కీలక పాత్రను పోషిస్తున్నప్పటికీ కేరళకు సీఎంగా రావాలని అధిష్ఠానం భావిస్తే ఈయన పేరు ఖరారయ్యే అవకాశం ఉన్నది. సీఎం అభ్యర్థిగా ఎలాంటి విభేదాలు తలెత్తకుండా హైకమాండ్ చాలా జాగ్రత్త పడుతోంది.

కేరళకు.. అబ్జర్వర్లు..

అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్‌లను కేరళ అబ్జర్వర్లుగా నియమించింది. బుధవారం రాత్రికి అబ్జర్వర్లు చేరుకుంటారని కేరళ కాంగ్రెస్ ఇంఛార్జి దీపా దాస్ మున్షీ తెలిపారు. కొత్తగా ఎన్నికైనటువంటి కాంగ్రెస్ ఎమ్మెల్యేల అభ్యర్థులుగా వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించనున్నారు. తరువాత సీల్డ్ కవర్‌లో ఎమ్మెల్యేల అభిప్రాయాలను నివేదిక రూపంలో హైకమాండ్‌కు అందజేయనున్నారు. చివరగా సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేల చేతుల మీదుగా సీల్డ్ కవర్ ద్వారా వెలువడే అవకాశం ఉన్నది.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా





**ఆమనగల్లు, సామాజిక తెలంగాణ న్యూస్/మే 06**

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణ కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని విస్మరించాయని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఏకకాలంలో రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. రైతుభరోసా పథకం కొనసాగింపుతో పాటు రైతు కూలీలకు ఇందిరమ్మ రైతుభరోసా అందిస్తున్నామని చెప్పారు. రైతుల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొంటూ, భూ పరిరక్షణకు రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవీందర్, అంజయ్య గుప్తా, యాదయ్య గౌడ్, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, ఏడీఏ శోభారాణి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ రిజిస్టర్ సర్కిల్ ఇంచార్జ్ ఆంజనేయులు, సీఈఓ పద్మాకర్ రెడ్డి, సర్పంచులు యాదయ్య, ప్రశాంతి రవి కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల అధ్యక్షుడు తెల్లమల్ల జగన్, అగ్రికల్చర్ ఏవో, ఏఈఏ, ఆయా బ్యాంకుల మేనేజర్లు రైతులు నాయకులు దేవరశెట్టి మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ సత్యం




**ఆమనగల్లు, సామాజిక తెలంగాణ న్యూస్/మే 06**

ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో పిట్టల రాములయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ శానమోని సత్యం మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా కల్పించారు. తన వంతు తక్షణ సాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ రవీంద్ర, వార్డు సభ్యులు అయోధ్య, గ్రామస్తులు వెంకటయ్య, శీను, శ్రీశైలం, మనీ తదితరులు ఉన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి'

- సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**ఆమనగల్లు, సామాజిక తెలంగాణ న్యూస్/మే 06**

నీతి, నిజాయితీ, ధర్మం వంటి సత్యమార్గాలు బోధించిన సంత్ సేవాలాల్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకుని సమాజం ముందుకెళ్లాలని ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బుధవారం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండాలో నిర్మిస్తున్న తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి ఆ తాండ సర్పంచ్ సేవ్య నాయక్ తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం సేవాలాల్ మెరియా యాడి ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని మాతను స్మరిచుకోవడం తో పాటు ఆయన ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఆయన వెంట నాయకులు రాజు, హేమ్లు, బద్య, సక్రు, హరియా, జై, హరిచంద్, లక్ష్మణ్, పీర్య, పాండు, కిషన్, గ్రామ పెద్దలు పలువురు ఉన్నారు.

# ఘనంగా రైతు వారోత్సవాలు




రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు



**ఎలిగేడు, సామాజిక తెలంగాణ న్యూస్/మే 06**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సుల్తాన్‌పూర్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా. బి. సతీష్ చంద్ర, రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్త డా. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, "యూరియా వినియోగం తగ్గించి, పంట మార్పిడి పాటిస్తే చీడపీడలు తగ్గి అధిక దిగుబడులు, సుస్థిర ఆదాయం లభిస్తుంది" అని సూచించారు. సేంద్రియ పద్ధతులు, భూసార పరీక్షలు, నాణ్యమైన విత్తనాలు, మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగు, ఆయిల్‌పామ్ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కేవలం ప్రభుత్వం ధృవీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్‌లో కొత్త జోష్
# షాద్‌నగర్‌లో కొత్త టీమ్ రెడీ


**-మండలాలకు కొత్త సారథులు. పార్టీ ప్రక్షాళనకు శ్రీకారం**

**-వీర్లపల్లి శంకర్ వ్యూహం ఫలిస్తున్నదా.**







**షాద్‌నగర్, మే 06 (సామాజిక తెలంగాణ):** షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో భారీ మార్పులకు రంగం సిద్ధమైనట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మండల, పట్టణ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తైనట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచనల మేరకు సమన్వయ కమిటీ పలుమార్లు సమావేశమై కొత్త అధ్యక్షుల జాబితాను అధిష్టానానికి పంపించినట్లు తెలుస్తోంది. పార్టీలో కొత్తవారికి అవకాశం కల్పిస్తూ, పాత అధ్యక్షుల స్థానంలో కొత్త ముఖాలకు బాధ్యతలు అప్పగించేందుకు పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

**కొత్త అధ్యక్షులు..**

ఫరూక్‌నగర్ మండలం -- రాయికల్ శ్రీనివాస్
కొందుర్గు మండలం -- కే. పురుషోత్తం రెడ్డి
కొత్తూరు మండలం -- శేఖర్ రెడ్డి
నందిగామ మండలం -- కుమార్ గౌడ్
జిల్లేడు చౌదరిగూడ మండలం -- చంద్రశేఖర్
కేశంపేట మండలం -- రమేష్
షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు -- నలమోని శ్రీధర్ ముదిరాజ్
కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు -- జే. సుదర్శన్ గౌడ్

కొత్తూరు మున్సిపాలిటీకి ఇప్పటికే అధ్యక్షుడిగా కొనసాగుతున్న జే. సుదర్శన్ గౌడ్‌కు మరోసారి అవకాశం కల్పించినట్లు సమాచారం. మిగతా స్థానాల్లో పూర్తిగా కొత్తవారికే ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఇప్పటి వరకు అధ్యక్షులుగా కొనసాగిన చల్లా శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, సర్వేంద్రిగూడెం రాజు, వీరేశం, హరినాథ్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్, కొంకల్ల చెన్నయ్యలకు పార్టీ ఉద్వాసన పలికినట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి పార్టీ వ్యవస్థపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక దృష్టి సారించడంతో ఈ మార్పులు చోటుచేసుకున్నాయని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అయితే కొత్త నియామకాలలో సామాజిక సమీకరణాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యం దక్కిందా..? మైనార్టీలు, ఎస్టీలకు అవకాశాలు ఎందుకు రాలేదనే చర్చ కూడా పార్టీ శ్రేణుల్లో కొనసాగుతోంది.

# రైతు శ్రేయస్సే లక్ష్యం

**- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి.**

**-తడిసిన వడ్లను వెంటనే మిల్లులకు తరలించండి: కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి , మే 6, ( సామాజిక తెలంగాణ):** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని సేకరిస్తున్నామని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వెల్లడించారు. బుధవారం జైపూర్ మండల పరిధిలోని టేకుమట్ల, ఇందారం, షెట్‌పల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మద్దతు ధరతో రైతుల నుంచి ధాన్యం సేకరిస్తోందని తెలిపారు. ఇటీవలి అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, తేమ శాతం తగ్గించి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్ల వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆధార్ ఆధారంగా రైతు వివరాలను ధ్రువీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సాగు విస్తీర్ణం, దిగుబడి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ధాన్యం నాణ్యతను కచ్చితంగా తనిఖీ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యానికి సంబంధించిన సొమ్ము నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు

# టేకుమట్ల కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

**-అడిషనల్ కలెక్టర్, తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ.**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 6, (సామాజిక తెలంగాణ):** జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామంలో అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రంలోని ధాన్యం తడిసిన విషయం తెలియగానే ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించింది. అడిషనల్ కలెక్టర్ వడాల రాములు, తహశీల్దార్ వనజారెడ్డి స్వయంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అధికారులు హుటాహుటిన పర్యటన రైతులకు కొండంత ధైర్యాన్నిచ్చింది. చెన్నూరు ఎమ్మెల్యే, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మార్గదర్శనంలో రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈ పరిణామం చాటిచెప్పింది. ఈ సందర్భంగా టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్ మాట్లాడుతూ, "అన్నదాత కష్టం ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా కానివ్వం. వర్షానికి తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి రైతు అధైర్యపడవద్దు. మీకు ఎలాంటి నష్టం జరగకుండా మేమంతా మీ వెన్నంటే ఉంటాం" అని హామీ ఇచ్చారు. రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో అధికారులతో నేరుగా మాట్లాడి, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చొరవ చూపడం సర్పంచ్ బల్ల వెంకటేష్ నాయకత్వ పటిమకు నిదర్శనమని గ్రామస్తులు చెబుతున్నారు. టేకుమట్లలో ప్రతి రైతుకు అండగా నిలబడి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండలంలో వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు గోదూరు, తిమ్మాపూర్ తాండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతోందో లేదో పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా వ్యవస్థలను సమీక్షించిన కలెక్టర్, నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. కేంద్రాల్లో మౌలిక వసతుల లోపం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్, వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వరప్రసాద్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జైపూర్ కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడు విశ్వంబర్ రెడ్డి కి కాంగ్రెస్ నేతల ఘన సన్మానం

**-పార్టీ బలోపేతమే లక్ష్యమని వెల్లడి**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 6, (సామాజిక తెలంగాణ):** జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన విశ్వంబర్ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వంబర్ రెడ్డి మాట్లాడుతూ, "మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే నా ప్రధాన లక్ష్యం అని, సీనియర్ల సలహాలు, కార్యకర్తల సహకారంతో ప్రతి గ్రామంలో పార్టీని పటిష్టం చేస్తాం. అందరినీ కలుపుకొని, ప్రజా సమస్యలపై పోరాడుతూ ముందుకు సాగుతాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల రవి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఆగిడి లింగన్న, అంబాల రవి, శ్రీనివాస్ గౌడ్, మున్నాభాయ్, పున్నం వెంకటేష్, జైను బాయ్, ఉష్క మల్ల రవి, గంజి రాజన్న, ఇందారం ఉపసర్పంచ్ శివ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలియజేశారు

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**-సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి**




**సామాజిక తెలంగాణ దోమ మండలం మే6** దోమ మండల కేంద్రంలో వరి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాలి శివ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొల్ల కవిత, వార్డు మెంబర్స్, సీనియర్ నాయకులు అధికారులు, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వినయ్ రెడ్డి



**ఆర్మూర్,మే 06 (సామాజిక తెలంగాణ):** నందిపేట్ మండలం సిద్ధాపూర్ గ్రామం లో కురుమే ముత్తమ్మ,ముత్తయ్య దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో బుధవారం వినయ్ రెడ్డి పాల్గొని నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి అనంతరం వినయ్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలు బహుకరించారు.ఈ సందర్భంగా వినయ్ రెడ్డి ని శాలువాతో సత్కరించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పాల్గొన్న నందిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్, సిద్ధాపూర్ గ్రామ నాయకులు, ఆర్మూర్ కౌన్సిలర్లు సడక్ వినోద్,తాటి హనుమాన్లు, కాంగ్రెస్ నాయకులు లవన్ కుమార్,చిట్టి రెడ్డి,ఆకుల రాము,రాకేష్ రెడ్డి,నటరాజు, మహేందర్ బిర్యాని,చేగంటి విజయ్,రవి కాంత్ రెడ్డి, కలిగోట శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్



**ఆర్మూర్,మే 06 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ నియోజక వర్గం దేగం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బండారి మణి దీపిక,బిజెపి నాయకులు బండారి యాదగిరి కూతురు వివాహం బుధవారం నందిపేట్ మండలం వన్నెల కే గ్రామంలో జరిగిన వివాహానికి ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్,మాజీ ఎంపీటీసీ సభ్యులు దేగాం ముత్యం రెడ్డి,బిజెపి నాయకులు కేసి ముత్తెన్న, గడ్డం కృష్ణారెడ్డి,ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్,ఓం ట్రేడర్ గంగ మోహన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే టీచర్స్ కాలనీ కి చెందిన ఉపాధ్యాయురాలు సునీత రెడ్డి కూతురి వివాహం పెర్కిట్ తిరుమల గార్డెన్ లో జరిగిన వివాహానికి ఈరవత్రి రాజశేఖర్ దంపతులు,గడ్డం కృష్ణారెడ్డి దంపతులు, బంజారా రజనీష్,ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్,దొండి గంగ మోహన్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## చెరువును కబ్జా చేస్తే ఊరుకోం

**-కానామెట్టు ఈదులకుంట చెరువు పరిరక్షణకు సిపిఐ పోరాట హెచ్చరిక**

**-ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన పానుగంటి పర్వతాలు**



**రాజేంద్రనగర్. సామాజిక తెలంగాణ** కానామెట్టు గ్రామ పరిధిలోని ఈదులకుంట చెరువును అక్రమ కబ్జాల నుంచి రక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. చెరువు భూమిలో రాత్రికి రాత్రే సెల్లార్ తవ్వకాలు చేపట్టి నిర్మాణాలకు సిద్ధమవుతున్న ఎస్విఎన్ కన్స్ట్రక్షన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ... "ఆరు ఎకరాల ఐదు కుంటల ఈదులకుంట చెరువు ప్రజల జీవనాధారం. చెరువును కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడం దారుణం. ప్రభుత్వ భూములను రక్షించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం" అని హెచ్చరించారు.చెరువులపై అక్రమ నిర్మాణాలు గ్రామాల భవిష్యత్తుకు ప్రమాదకరమని, భూగర్భ జలాలు తగ్గిపోవడం, రైతులకు సాగునీటి సమస్యలు ఏర్పడతాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ఆస్తులను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు.అక్రమ కబ్జాలను వెంటనే తొలగించి చెరువు పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఈ. రామకృష్ణ, కే. చందు యాదవ్, శేర్లింగంపల్లి మండల కార్యదర్శి తుప్పాకుల రాములు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు జెట్టి శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లమట్టి పేరుతో సిండికేట్ వ్యాపారం చేయవద్దు

**-ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..**



**ఆర్మూర్,మే 06 (సామాజిక తెలంగాణ):** గోదావరి పరివాహక నుంచి నల్లమట్టిని తరలించే వ్యవహారంలో నాకు ఏలాంటి ప్రమేయం లేదు.రైతులెవరు బాధపడొద్దని అన్నారు. కొంతమంది కావాలని తనను బదనం చేస్తున్నారని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.నందిపేట్ లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నందిపేట్ నుంచి భారీ వాహనాల్లో నల్లమట్టి తరలించేటప్పుడు వాహనాలు అతివేగంగా వెళ్లవద్దని సూచించినందుకు తనను కొందరు ఉద్దేశపూర్వకంగా బదనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూడా ఇదే విషయాన్ని చెప్పారని గుర్తు చేశారు.రైతుల ప్రయోజనం కోసం తాను ఎంత దూరమైనా వెళ్తానని చెప్పారు.అసెంబ్లీలో రైతు సమస్యలపై తాను స్పందిస్తున్న తీరును వివరించారు.వందల సంఖ్యలో వాహనాలు ఇరుకు రోడ్లలో వేగంగా వెళ్తే ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నదని మాత్రమే సూచించినట్లు తెలిపారు. తాను కూడా రైతు బిడ్డ నేనని చెప్పారు.నల్ల మట్టి పేరుతో సిండికేట్ వ్యాపారం చేయొద్దని,గ్రామాల్లో గ్రామ కమిటీల పేరిట వసూళ్లకు పాల్పడవద్దని ఇది రైతుపై భారం పడుతుందని అన్నారు.కొందరు రైతుల పేరు చెప్పి ఇతర ప్రాంతాల్లోని ఇటుక బట్టీలకు నల్లమట్టిని తరలించవద్దని సూచించారు.నేను కానీ, ప్రభుత్వం కానీ రైతు సంక్షేమం కోసమే పాటు పడతామని స్పష్టం చేశారు.నల్లమట్టిని పొలాల్లోకి తరలిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని లేనిపోని అపోహలకు ఆస్కారం ఇవ్వవద్దని రాకేష్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని రైతులు ఎక్కడైనా తమకు ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.నల్ల మట్టి తరలింపు విషయంలో అవసరమైతే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇతర ఉన్నత అధికారులను కలిసి సమస్య పరిష్కారం కు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.రెండున్నర ఏళ్లలో తాను అపనిందలు లేకుండా ఉన్నానని ఏనాడు అభివృద్ధిని అడ్డుకోలేదని వివరించారు.నెలరోజులుగా కల్లాలపై ఉన్న వడ్లను తరలించాల్సిన అవసరం ఉందని రైతులను ఏ విషయంలోనూ ఇబ్బందులకు గురిచేసిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.అవసరమైతే రైతుల కోసం ప్రాణ త్యాగం చేస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.

# తెలంగాణలో రానున్నది బీజేపీ సర్కార్

**-కాంగ్రెస్ అవినీతికి స్వస్తి పలుకుదాం బీఆర్ఎస్‌ను చూశారు.. కాంగ్రెస్‌ను చూశారు.. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి**

**-మోదీ సభను విజయవంతం చేయాలి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి**

**-రాష్ట్ర నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి పిలుపు**






**సామాజిక తెలంగాణ.షాద్‌నగర్:** తెలంగాణ వికాసమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని బీజేపీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ షాద్‌నగర్ పట్టణంలో పార్టీ ఇన్‌చార్జి అందె బాబయ్య ఆధ్వర్యంలో మోదీ పర్యటన పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా గుజ్జల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు పదేళ్ల బీఆర్ఎస్ పాలనను చూశారని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనను కూడా చూస్తున్నారని అన్నారు. రెండు పార్టీల పాలనలో అవినీతి, అబద్ధపు హామీలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రైతులకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉద్యోగాలు, మహిళల ఖాతాల్లో డబ్బులు వంటి హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్--బీఆర్ఎస్ లోలోపల కుమ్మక్కై ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. విద్యుత్ కోతలు, కాళేశ్వరం, ఈ-రేస్ వ్యవహారాలపై హడావిడి చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలు ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు.ప్రధాని మోదీ తెలంగాణకు అభివృద్ధిని వెంట తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర నిధులతో రాష్ట్రంలో జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, రైతులకు సహాయం, మెడికల్ కళాశాలల అభివృద్ధి వంటి అనేక పనులు జరిగాయని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ సభ తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పుకు నాంది పలుకుతుందని అన్నారు. బీజేపీకి ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని, మోదీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మోదీ సభకు అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పతంగి రాజభూపాల్ గౌడ్, రాష్ట్ర నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి, పార్టీ ఇన్‌చార్జి అందె బాబయ్య, కక్కునూరు వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ కా షాన్ 'ప్రతాపన్న'కు పదవి ఎప్పుడూ

**-నామినేటెడ్ పోస్టుల పండగలోనూ మాజీ ఎమ్మెల్యేకు మళ్లీ నిరాశేనా.**

**-17 కార్పొరేషన్లకు చైర్మన్లు.. 11 మందికి వైస్ చైర్మన్ పదవులు**

**చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం శీతకన్ను.**

**'-పుణ్యకాలం దాటిపోయాక పదవి ఇచ్చినా ఉపయోగమేంటి. అంటూ అభిమానుల ఆవేదన**



**సామాజిక తెలంగాణ.షాద్‌నగర్,** తెలంగాణలో నామినేటెడ్ పదవుల భర్తీ మరోసారి రాజకీయ వేడి రాజేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా 17 కార్పొరేషన్లకు చైర్మన్లు, 11 మంది వైస్ చైర్మన్లను ప్రకటించగా.. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డికి మాత్రం మరోసారి నిరాశే ఎదురైందన్న చర్చ నియోజకవర్గ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా శంషాబాద్‌లోని ప్రతాప్‌రెడ్డి నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విషయం అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. ఆ సమయంలో ఆయన రాజకీయ భవిష్యత్తుపై స్పష్టమైన హామీలు కూడా ఇచ్చినట్లు ప్రతాప్‌రెడ్డి అనుచరులు గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, షాద్‌నగర్‌లో పార్టీ పునాది బలపడటానికి ప్రతాప్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని చెబుతున్నారు.అయితే ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఆయనకు ఎలాంటి నామినేటెడ్ పదవి దక్కకపోవడం ఆయన అభిమానుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే పలుమార్లు నామినేటెడ్ పోస్టుల భర్తీ జరిగినప్పటికీ ప్రతాప్‌రెడ్డి పేరు పక్కన పడుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా ప్రతాప్‌రెడ్డి పేరును అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు సిఫార్సు లేఖలు పంపినట్లు ప్రచారం జరుగుతోంది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కూడా ప్రతాప్‌రెడ్డి అంశాన్ని ప్రస్తావించినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.అయినా కూడా ప్రతాప్‌రెడ్డికి పదవి విషయంలో స్పష్టత రాకపోవడం వెనుక కారణాలేమిటన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లోనే మొదలైంది. సౌమ్యుడిగా, సమన్వయంతో రాజకీయాలు చేసే నాయకుడిగా పేరున్న ప్రతాప్‌రెడ్డిపై అధిష్టానం ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తోందో అర్థం కావడం లేదని ఆయన అనుచరులు అంటున్నారు.సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రతాప్‌రెడ్డి రాజకీయ ప్రభావం స్పష్టంగా కనిపించిందని స్థానిక నేతలు చెబుతున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు చేదోడువాదోడుగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నప్పటికీ సరైన గుర్తింపు దక్కకపోవడం బాధాకరమని అభిప్రాయపడుతున్నారు. "ఇప్పటికే పాలనలో సగం కాలం పూర్తయింది.. ఎన్నికల సమయానికి పదవి ఇచ్చినా ప్రయోజనం ఏముంటుంది.. పుణ్యకాలం దాటిపోయాక ఇచ్చే బుజ్జగింపులు ఉపయోగం ఉండవు" అంటూ ప్రతాప్‌రెడ్డి అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఇకనైనా సీరియస్‌గా స్పందించకపోతే నియోజకవర్గంలో పార్టీకి రాజకీయంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# కేటీఆర్ ఓ "డ్రగ్ డాన్". ఖబడ్దార్

**-'వరి వేస్తే ఉరే" అన్న పార్టీకి రైతులపై మాట్లాడే హక్కు లేదు**

**-బీఆర్ఎస్ హయాంలో వేలాది మంది రైతుల ఆత్మహత్యలు**

**-మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిపై మాట్లాడితే ఊరుకోం**

**-సీఎల్పీ కార్యాలయంలో వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి ఫైర్**





సామాజిక తెలంగాణ. షాద్‌నగర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "డ్రగ్ డాన్ కేటీఆర్.. మరోసారి సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడితే ఖబడ్దార్" అంటూ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. రైతులను మోసం చేసి, ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం బీఆర్ఎస్ నేతలకు అలవాటైందని మండిపడ్డారు. "యాసంగిలో వరి వేస్తే ఉరే వేసుకున్నట్టే అని రైతులను భయపెట్టింది కేసీఆర్ ప్రభుత్వం కాదా.. ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్‌కు నైతిక హక్కు ఎక్కడుంది.. అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారని, 6 నుంచి 8 వేల మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర కోసం ఆందోళన చేసిన వారిని జైళ్లకు పంపించిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని విమర్శించారు .2017లో ఖమ్మం మిర్చి రైతుల ఉద్యమం సమయంలో రైతులపై కేసులు పెట్టి వేధించారని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించిన రైతులు, దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. "డ్రగ్ మాఫియా, వైన్స్ మాఫియా, ఇసుక మాఫియాగా పేరు తెచ్చుకున్న కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడటం హాస్యాస్పదం" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నాలుగు విడతల్లో రుణమాఫీ అంటూ రైతులను మోసం చేశారని, ఇచ్చిన డబ్బు వడ్డీలకే సరిపోలేదని అన్నారు. కానీ ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి రైతుల కోసం 24 గంటలు శ్రమిస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉదండాపూర్ భూ నిర్వాసితులను వేధించిన చరిత్ర కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, రైతు వ్యతిరేక పాలన చేసిన పార్టీ ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. "రైతుల కోసం నిజంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే. సీఎం రేవంత్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు" అని హెచ్చరించారు.

## కల్లాల్లో కన్నీరవుతున్న కర్షకుడి కష్టం - కొనుగోలులో జాప్యం వద్దు

**- తడిసిన ధాన్యానికి పరిహారం చెల్లించాలి - సీపీఎం నేత గోమాస ప్రకాష్.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 6, (సామాజిక తెలంగాణ):

"ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంట కల్లాల్లోనే కుళ్లిపోతుంటే చోద్యం చూడటం అధికారులకు తగదు" అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు పడకేసిన పాములా నత్తనడకన సాగుతోందని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం మండల పరిధిలోని జైపూర్, ముదిగుంట ఐకేపీ కేంద్రాలను సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "రైతన్న గుండె మండిపోతోంది. 15 రోజులుగా కల్లాల్లోనే ధాన్యం రాశులుగా పోసి ఉంది. కాంటా వేసే నాథుడు లేడు. తీరా అకాల వర్షం దంచికొట్టడంతో అన్నదాత ఆశలు ఆవిరయ్యాయి. ఇది అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట" అని మండిపడ్డారు. యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని తూకం వేసి, తరుగు లేకుండా మిల్లులకు తరలించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణాకు లారీల కొరత తీర్చాలని, ప్రతి కేంద్రానికి సరిపడా గన్నీ బ్యాగులు యుద్ధప్రాతిపదికన సరఫరా చేయాలని కోరారు. దళారీ వ్యవస్థ కోరలు పీకి, రైతుకు గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అకాల వర్షంతో తడిసి, మొలకెత్తి నష్టపోయిన రైతులను ప్రభుత్వం మానవీయ కోణంలో ఆదుకోవాలని, పంట నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని గోమాస ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సీపీఎం నాయకులు ఎం. సురేందర్, తిరుపతి, మల్లేష్‌తో పాటు రైతులు లచ్చయ్య, ఓదెలు, నరసింహారెడ్డి, దేవయ్య, సత్తిరెడ్డి, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ తనిఖీ - పరిశుభ్రతే ప్రథమం

**-ప్లాస్టిక్‌కు చెక్, ఉపాధికి స్పీడ్ - ఎంపీఓ బాపురావు.**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 6, (సామాజిక తెలంగాణ):

జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు బుధవారం జైపూర్ గ్రామ పంచాయతీని యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా సందర్శించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యాన్ని పకడ్బందీగా నిర్వహించి ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి వర్మీ కంపోస్టు తయారు చేయాలని సూచించారు. ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచి టెంట్, తాగునీటి వసతి కల్పించాలని, అన్ని రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలని, నర్సరీ మొక్కలకు నిత్యం నీరు అందించి పచ్చదనం పెంచాలని తెలిపారు. ఈ తనిఖీలో ఎంపీఓ వెంట పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యంగునికి వీల్‌చైర్ అందజేత



జవహర్‌నగర్, మే 6 (సామాజిక తెలంగాణ):

గబ్బిలలపేటలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగుడు శివకుమార్ చిన్ననాటి పోలియో వ్యాధి కారణంగా రెండు కాళ్లు పనిచేయక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బయటకు వెళ్లడానికే కష్టాలు పడుతున్న అతనికి వీల్‌చైర్ అందజేయడం జరిగింది. తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరుగు శివకుమార్ సమాచారం అందించగా, జర్నలిస్టు పంభోజు గంగాధర్ కుటుంబం స్పందించింది. బుధవారం వారి కుమారుడు పంభోజు సాయి కృష్ణ జన్మదినం సందర్భంగా శివకుమార్‌కు వీల్‌చైర్ అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ తన పరిస్థితిని గుర్తించి సహాయం చేసిన గంగాధర్--గీత దంపతులకు, సాయి కృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర చారి, రాము, కూచిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీపిపి ఏరియా బీసీ లైజన్ అధికారిగా పి. వీరబ్రహ్మం నియామకం.

**-ఈడీ చిరంజీవి, జీఎంల అభినందనలు.**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 6, (సామాజిక తెలంగాణ),:

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం లైజన్ అధికారి గా పి. వీరబ్రహ్మం నియమితులయ్యారు. ఈ మేరకు జీఎం (పర్సనల్)(ఈఈ & ఆర్సీ), కార్పొరేట్ కార్యాలయం, కొత్తగూడెం ఉత్తర్వులు జారీ చేసింది. వీరబ్రహ్మం నియామకం పట్ల ఎస్టీపీపీ ఈడీ సిహెచ్. చిరంజీవి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఎస్టీపీపీ జీఎం ఎం. నరసింహారావు, జీఎం (పీసీఎస్) & (ఓ అండ్ ఎం) ఎం. మదన్‌మోహన్ కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మం మాట్లాడుతూ, "నన్ను లైజన్ ఆఫీసర్‌గా ఎంపిక చేసిన సింగరేణి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధికారులకు, ఎస్టీపీపీ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు. బీసీ ఉద్యోగుల సంక్షేమం, ఉన్నతి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. బీసీ & ఓబీసీ అసోసియేషన్ సెంట్రల్ ప్రెసిడెంట్ ఎ. నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎన్. రమేష్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులా, ఎస్టీపీపీ ఎస్సీ లైజన్ అధికారి జనగామ శ్రీనివాస్, ఎస్టీ లైజన్ అధికారి దేవేందర్ సింగ్, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కేవీ శ్రీనివాస్, డీజీఎం (పర్సనల్) కిరణ్ బాబుతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొని వీరబ్రహ్మంకు శుభాకాంక్షలు తెలిపారు.

## నష్టంపై సర్వే చేసి పరిహారం ఇప్పిస్తామని హామీ

**- మంత్రి వివేక్ వెంకటస్వామి రైతులకు భరోసా.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 5, (సామాజిక తెలంగాణ):

చెన్నూరు నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి భరోసా కల్పించారు. వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటికే పంట నష్టంపై వ్యవసాయ శాఖ మంత్రితో చర్చించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే అధికారులతో పంట నష్టంపై సమగ్ర సర్వే చేయించి, నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని మంత్రి వివేక్ వెంకటస్వామి సూచించారు.

## రైతు వారోత్సవాల్లో ఆర్థిక పాఠాలు.

**-దీర్ఘకాలిక, స్వల్పకాలిక, పంట రుణాలపై రైతులకు దిశానిర్దేశం.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 6, (సామాజిక తెలంగాణ),:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల 3వ రోజు కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా బ్యాంకింగ్ రంగం మరియు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంయుక్తంగా రైతులకు ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించాయి. ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ సాయి కుమార్, ఏడీసీసీబీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, సీఎఫ్ఎల్ జిల్లా కో-ఆర్డినేటర్ కే. రాజేష్ ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. దీర్ఘకాలిక రుణాలు, స్వల్పకాలిక రుణాలు, పంట రుణాల ఆవశ్యకత, రుణ దరఖాస్తు విధానం, ప్రభుత్వ వడ్డీ రాయితీ పథకాలు, సకాలంలో రుణ చెల్లింపుల వల్ల కలిగే లాభాలను వారు రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఆధునిక బ్యాంకింగ్ సేవలను అందిపుచ్చుకొని రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ సదస్సులో మండల వ్యవసాయ అధికారి శివలీల, జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ శ్రవణ్, పెగడపల్లి సర్పంచ్ రామగిరి రాము, పీఏసీఎస్ డైరెక్టర్లు, పీఏసీఎస్ సీఈఓ, వార్డు సభ్యులు, మండల ప్రజాప్రతినిధులు, ఏఈఓలు, వివిధ బ్యాంకుల అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# తడకమళ్ళలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం



**మిర్యాలగూడ, మే 6 (సామాజిక తెలంగాణ):**
తడకమళ్ళ గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం ప్రారంభించిన అనంతరం వారికి షాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులు తమ సొంతింటి కలను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ, “ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి లబ్ధిదారుడికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ, పార్టీలు--కులాలకు అతీతంగా అర్హత ఆధారంగా ఇళ్లు మంజూరు చేస్తున్నాం. నియోజకవర్గంలో ఇప్పటివరకు 3,500 ఇళ్లు ఇచ్చాం, మిగిలిన వారికి కూడా త్వరలో ఇళ్లు అందిస్తాం. ప్రతి ఒక్కరికీ గూడు, నీడ కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మర్రిగూడలో మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి

**మర్రిగూడ, మే 6 (సామాజిక తెలంగాణ):**
మర్రిగూడ మండల కేంద్రంలో మద్యం మత్తులో ఉన్న వ్యక్తి ఒక ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి చేసిన ఘటన కలకలం రేపింది. నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాదుకు వెళుతుండగా, బైకు సైడ్ ఇవ్వలేదనే కారణంతో గొడవకు దిగిన వ్యక్తి డ్రైవర్‌పై దాడి చేశాడు. ఈ ఘటనలో డ్రైవర్ గాయపడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాతృపూజ కార్యక్రమం


**-ఘనంగా ఈశ్వరమ్మ వర్ధంతి కార్యక్రమాలు**



**కరీంనగర్, మే 6 (సామాజిక తెలంగాణ):**
శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బస్టాండ్ చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ, సత్యసాయి మందిరంలో మాతృపూజ నిర్వహించారు. భగవాన్ బాబా తల్లిగారు ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా ఉదయం నగర్ సంకీర్తన, మధ్యాహ్నం వరకు మాతృపూజ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం సుమారు 300 మందికి మహా నారాయణ సేవ భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు, కన్వీనర్, సభ్యులు పాల్గొన్నారు.

# సమష్టిగా పనిచేసి మన్ననలు పొందాలి

**- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా**



**ఆమనగల్లు, మే 06 (సామాజిక తెలంగాణ):**
సమష్టిగా పనిచేసి ప్రజల మన్ననలు పొంది విజయవంతం కావాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా కోరారు. పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో బుధవారం ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన అబ్దుల్ ఖాదర్ లను మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ తో కలిసి చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డైరెక్టర్ అంజయ్య గుప్తా, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రూపం వెంకట్ రెడ్డి, అబ్దుల్ రహీం తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలనలో రైతులకు ఎంతో మేలు





**- చైర్ పర్సన్ యాట గీత నర్సింహా**

**- ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న చైర్ పర్సన్ యాట గీతా నర్సింహా**

**- మార్కెట్ యార్డులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గీత నర్సింహా**

**ఆమనగల్లు, మే 06 (సామాజిక తెలంగాణ):**
సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని మార్కెట్ చైర్ పర్సన్ యాట గీతా నర్సింహా అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ దేశంలో అగ్రభాగాలా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. ఆమనగల్లు మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం గీతా నర్సింహా సందర్శించారు. మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, పీఏసీఎస్ సీఈవో పద్మాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లతో కలిసి మార్కెట్ యార్డు ఆవరణను , కొనుగోలు కేంద్రంలో విక్రయానికి తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. వేసవి నేపథ్యంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గీత నర్సింహా ప్రారంభించారు. మార్కెట్ యార్డ్ ఆవరణలోకి పందులు రాకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర రెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించి రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నట్లు చెప్పారు. సన్న వరి ధాన్యానికి క్వింటాలకు రూ. 500 ప్రోత్సాహక అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. రాబోవు ఖరీఫ్ సీజన్ కు రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు. రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని గీత నర్సింహా హెచ్చరించారు. మార్కెట్ యార్డులో రైతులకు మెరుగైన వసతులు కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుతో హాస్టల్లో సాగు విస్తీర్ణం పంటల దిగుబడి గణనీయంగా పెరిగింది అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, మిట్టపల్లి అంజయ్య, తాళ్ల రవీందర్, పొట్టేళ్ల యాదయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా**





**ఆమనగల్లు, మే 06 (సామాజిక తెలంగాణ):**
రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణ కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని విస్మరించాయని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఏకకాలంలో రూ. 2 లక్షల లోపు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. రైతుభరోసా పథకం కొనసాగింపుతో పాటు రైతు కూలీలకు ఇందిరమ్మ రైతుభరోసా అందిస్తున్నామని చెప్పారు. రైతుల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొంటూ, భూ పరిరక్షణకు రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవీందర్, అంజయ్య గుప్తా, యాదయ్య గౌడ్, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, ఏడీఏ శోభారాణి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ రిజిస్టర్ సర్కిల్ ఇంచార్జ్ ఆంజనేయులు, సీఈఓ పద్మాకర్ రెడ్డి, సర్పంచులు యాదయ్య, ప్రశాంతి రవి కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, అగ్రికల్చర్ ఏవో, ఏఈఏ, ఆయా బ్యాంకుల మేనేజర్లు రైతులు నాయకులు దేవరశెట్టి మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ఛైర్మన్ గా గంప వెంకటేష్ బాధ్యతల స్వీకరణ

**- అసిస్టెంట్ రిజిస్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టిన గంప**



**ఆమనగల్లు, మే 06 (సామాజిక తెలంగాణ):**
హైకోర్టు ఆదేశాల మేరకు ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గం కొలువుదీరింది. బుధవారం ఆమనగల్లు సింగల్ విండో ఛైర్మన్ గా గంప వెంకటేష్ గుప్తా బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా డీసీఓ కార్యాలయం నుంచి వచ్చిన అసిస్టెంట్ రిజిస్టర్ ఆంజనేయులు వెంకటేష్ గుప్తాకు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ.. గత ఆరు నెలలుగా సన్న చిన్నకార రైతులు ప్రాథమిక సహకార సంఘం వారి ఆజమాయిషి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు హైకోర్టు ఉత్తర్వులతో ప్రభుత్వం ఆగమేఘాల మీద సింగల్ విండో పాలకవర్గాలను కొనసాగిస్తూ జీవో విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలతో పాటు రైతులకు సబ్సిడీపై పంట రుణాలు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటామని వెంకటేష్ గుప్తా తెలిపారు. కార్యక్రమంలో ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి పద్మాకర్ రెడ్డి, సిబ్బంది దేవేందర్, అల్లాజీ, మహేష్ పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి’

**- సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా**



**ఆమనగల్లు, మే 06 (సామాజిక తెలంగాణ):**
నీతి, నిజాయితీ, ధర్మం వంటి సత్యమార్గాలు బోధించిన సంత్ సేవాలాల్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకుని సమాజం ముందుకెళ్లాలని ఆమనగల్లు సింగల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బుధవారం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండాలో నిర్మిస్తున్న తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి ఆ తాండ సర్పంచ్ సేవ్య నాయక్ తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం సేవాలాల్ మెరియా యాడి ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని మాతను స్మరిచుకోవడం తో పాటు ఆయన ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఆయన వెంట నాయకులు రాజు, హేమ్లు, బద్య, సక్రు, హరియా, జై, హరిచంద్, లక్ష్మణ్, పీర్య, పాండు, కిషన్, గ్రామ పెద్దలు పలువురు ఉన్నారు.

# రైల్వే ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయాలి

**-ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ డిమాండ్.**



దేవరకొండ మే 06 .(సామాజిక తెలంగాణ):. డిండి మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమాన్నీ విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత యువజన సమాఖ్య నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ హాజరై మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రైమ్ మినిస్టర్ కు లెటర్ల ద్వారా రైల్వే శాఖలోని ఖాళీగా ఉన్నా 2.75 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ నియమాకాలు జరగడం లేదు అదే సమయంలో 2 శాతం ఉద్యోగాల కోత నిర్ణయం యువతకు అన్యాయమని,అఖిల భారత యువజన సమాఖ్య పక్షాన తెలియజేస్తున్నాం ఖాళీలు ఎందుకు భర్తీ చేయడం లేదు, ఆర్ ఆర్ బిఫలితాలు ఎందుకు పెండింగ్లో ఉన్నాయి,ఉద్యోగాల కోత ఎందుకు చేస్తున్నారు, రైల్వేలోని అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి, ఆర్ ఆర్ బిఫలితాల్లో తక్షణమే విడుదల చేయాలి,ఉద్యోగాల కోత నిర్ణయాన్ని రద్దు చేయాలి,యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలి ఉద్యోగం మాహక్కు మాపై అన్యాయం ఆపండనీ ప్రైమ్ మినిస్టర్ కు లెటర్ల ద్వారా నిరసన తెలియజేశారు .మా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రైమ్ మినిస్టర్ ని కోరుతున్నాము.లేదంటే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారన్నారు.ఈ లెటర్లన్నీ ప్రైమ్ మినిస్టర్ కి చేరేలా పంపించాలని పోస్ట్ ఆఫీస్ అధికారికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కోశాధికారి నాయక్ మధుకర్, ఎండీ ఆదిల్, బుషిపాక గోవర్ధన్ ,కళ్లెం సిద్దు, శశివరన్ ,రజినీకాంత్, కొండల్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ సత్యం



ఆమనగల్లు, మే 06 (సామాజిక తెలంగాణ): ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో పిట్టల రాములయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ శానమోని సత్యం మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా కల్పించారు. తన వంతు తక్షణ సాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ రవీంద్ర, వార్డు సభ్యులు అయోధ్య, గ్రామస్తులు వెంకటయ్య, శీను, శ్రీశైలం, మనీ తదితరులు ఉన్నారు.

# స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంప్




దేవరకొండ మే 06. (సామాజిక తెలంగాణ): దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలోకరాటే సమ్మర్ క్యాంప్ ని డి ఎస్ పిశ్రీనివాస రావు , అధ్యక్షుడు ఎన్ విటి సభ్యులతో కలిసి ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి సమ్మర్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కరాటే ముఖ్యంగా ఆడపిల్లలకు ఎంతో అవసరమని ఆత్మరక్షణ కోసం అని కరాటే అనేది జపాన్‌కు చెందిన ఒక ప్రాచీన, ప్రసిద్ధ యుద్ధ కళ 'కరాటే' అంటే జపనీస్ భాషలో "వట్టి చేతులు అని అర్థం, అంటే ఆయుధాలు లేకుండా కేవలం శరీర భాగాలను ఉపయోగించి చేసే ఆత్మరక్షణ విద్య. ఇది శారీరక దారుఢ్యంతో పాటు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, గౌరవం వంటి మానసిక విలువలను పెంపొందిస్తుంది అని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్ ,కె పంతుల నాయక్ ,ఏటిఓ ఐడిప్రసన్న కుమార్, వైఎస్ కరుణాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు, ఎస్ ఎఫ్ ఐబుడగ వెంకటేష్ , ఎల్ ఐసియాదగిరి, రాము ,జమీర్, శ్రీను కరాటే మాస్టర్ గోపి, మాస్టర్స్ లచ్చిరాం, లక్పతి, సోమ్లా, అభినయ్, విద్యార్థులు, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.కరాటే సమ్మర్ క్యాంపుకు రావాలనుకున్నవారు 9603174937 ఈ నెంబర్ ను సంప్రదించండి.

# అచ్చంపేటలో శాంతి కమిటీ సమావేశం




అచ్చంపేట, మే 6 (సామాజిక తెలంగాణ): ఈ నెల 27న జరగనున్న బక్రీద్ పండుగను మతసామరస్యంతో, శాంతియుతంగా నిర్వహించాలని అచ్చంపేట డిఎస్పీ శ్రీనివాసులు సూచించారు.శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "యువత అవాంఛనీయ సంఘటనలకు దూరంగా ఉండాలి, మంచి మార్గంలో నడవాలి. మద్యం, అల్లర్లు, వివాదాలకు దూరంగా ఉండి శాంతి భద్రతలకు సహకరించాలి" అని అన్నారు.ఈ సమావేశంలో సిఐ నాగరాజు, ఎస్సై సద్దాం హుస్సేన్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పెరిగిన వంటగ్యాస్ ధరలపై సీపీఐ ఆందోళన








కల్వకుర్తి/ మే 6 (సామాజిక తెలంగాణ) పెరిగిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు.కల్వకుర్తిలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు నేతృత్వంలో ఆందోళన జరిగింది. "సిలిండర్ ధర 450 రూపాయల నుంచి 900 రూపాయలకు పెరిగింది, కమర్షియల్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి" అని ఆయన విమర్శించారు.తిమ్మాజిపేటలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు మారేడు శివశంకర్, మండల కార్యదర్శి ఎస్.కె. ఖాజా మైనుద్దీన్ మాట్లాడుతూ, "బీజేపీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోంది. పెట్రోల్ బంకుల్లో స్టాక్ లేకపోవడం, సిలిండర్ బుకింగ్‌కు వారం పది రోజులు పడుతోంది" అని అన్నారు.నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి పాల్గొని, "ఎన్నికల సమయంలో ధరలు పెంచమని చెప్పకుండా, పోలింగ్ ముగిసిన వెంటనే పెంచడం మోసపూరిత చర్య" అని విమర్శించారు. ఖాళీ సిలిండర్లతో సీపీఐ శ్రేణులు వినూత్న నిరసన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వంగూరులో రైతు వారోత్సవాలు




వంగూరు, మే 6(సామాజిక తెలంగాణ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వంగూరు రైతు వేదికలో రైతు వారోత్సవాలు నిర్వహించారు.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం పాలెం శాస్త్రవేత్తలు డా. కడ సిద్ధప్ప, జీ. పార్వతి రైతులకు బ్యాంకు రుణాలు, సుస్థిర సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచించిన 6 అంశాలను వివరించారు.రైతులకు యూరియా వినియోగం తగ్గించడం, నేల సంరక్షణ, నాణ్యమైన విత్తనాలు, మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల వాడకం, సేంద్రీయ వ్యవసాయం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై సూచనలు చేశారు. రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, వెటర్నరీ డాక్టర్ వై. మల్లేష్, సర్పంచ్ పురుగుల యాదయ్య, బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# సూదిని రాంరెడ్డి కి గ్రామ పంచాయతి ట్రిబ్యునల్ చైర్మన్ పదవి



ఆమనగల్లు, మే 6 (సామాజిక తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామ పంచాయతి ట్రిబ్యునల్ చైర్మన్‌గా మాడ్గుల్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూదిని రాంరెడ్డిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.అదే విధంగా సభ్యులుగా కృష్ణ కుమార్ నాగులూరి, భూస వేణుగోపాల్ యాదవ్లను నియమించారు. ఈ ట్రిబ్యునల్ రెండేళ్ల పాటు కొనసాగి, గ్రామ పంచాయతీల వివాదాలు, ఎన్నికల కేసులు, ప్రజాప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించనుంది.చైర్మన్‌గా నియమితులైన రాంరెడ్డిని కాంగ్రెస్ నాయకులు, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అభినందించారు.

# ఘనంగా రైతు వారోత్సవాలు పాల్గొన్న రైతులు





ఎలిగేడు, మే 6 (సామాజిక తెలంగాణ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సుల్తాన్‌పూర్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు .కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా. బి. సతీష్ చంద్ర, రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్త డా. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, "యూరియా వినియోగం తగ్గించి, పంట మార్పిడి పాటిస్తే చీడపీడలు తగ్గి అధిక దిగుబడులు, సుస్థిర ఆదాయం లభిస్తుంది" అని సూచించారు.సేంద్రియ పద్ధతులు, భూసార పరీక్షలు, నాణ్యమైన విత్తనాలు, మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగు, ఆయిల్‌పామ్ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కేవలం ప్రభుత్వం ధృవీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అస్మత్‌పూర్‌లో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**ఇబ్రహీంపట్నం, మే 6 (సామాజిక తెలంగాణ):**

మంచాల మండలం అస్మత్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ, "అస్మత్‌పూర్ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలి. తెలంగాణ పల్లెలు సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లులు. ప్రజల నమ్మకాలను గౌరవించేలా ఆలయాల పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు

# ఎలిగేడు ధూళికట్ట సహకార సంఘంలో కొత్త ఇంచార్జ్






**ఎలిగేడు, మే 6 (సామాజిక తెలంగాణ):**

ఎలిగేడు మండలం ధూళికట్ట సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్‌గా పుల్లూరి వేణుగోపాల్ రావు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు .సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం అధికారులను ఇంచార్జ్‌లుగా నియమించింది. హైకోర్టు తీర్పు అనంతరం ఇప్పటి వరకు ఇంచార్జ్‌గా ఉన్న అహ్మద్ అలీ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సహకార సంఘం బద్ధం రవీందర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఆర్యవైశ్యులకు అన్యాయం - నాగరాజు గుప్త



**మర్రిగూడ, మే 6 (సామాజిక తెలంగాణ):**

ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బురుగు నాగరాజు గుప్త కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు. మర్రిగూడలో విలేకరులతో మాట్లాడుతూ, "గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు లభించాయి. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను కూడా పట్టించుకోని పరిస్థితి నెలకొంది" అని అన్నారు. ఇకనైనా ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## యాచారం మండల కేంద్రములోని సాయి శరనమ్ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




**యాచారం సామాజిక తెలంగాణ న్యూస్ మే6**

పేదింటి ఆడబిడ్డల సహాయర్థము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇస్తున్నటువంటి కల్యాణలక్ష్మి – షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమములో భాగముగా..ఇబ్రహీంపట్నం నియోజకవర్గము అభివృద్ధి ప్రదాత గౌరవ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిగారి చేతుల మీదుగా యాచారం మండలము లోని అన్ని గ్రామాలకు కలుపుకుని 310 మంది లబ్ధిదారులకు,, కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడము జరిగింది .ఈయొక్క కార్యక్రమములో ప్రభుత్వ అధికారులు ఎ. ఎం సి చైర్మన్ , డైరెక్టర్ లు , ఆయా గ్రామాల సర్పంచ్ లు , మాజీ పజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులూ మహిళలులబ్ది దారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కరీంనగర్ కార్పొరేషన్ నిర్లక్ష్యం

# రోడ్డుపై పారుతున్న తాగునీరు

**- గంజి మార్కెట్‌లో పైప్‌లైన్ లీకేజీతో వేల లీటర్ల వృథా -- ప్రజలు, వ్యాపారుల ఆందోళన**



**కరీంనగర్, మే 5 (సామాజిక తెలంగాణ):**


పట్టణ హృదయంలోని రద్దీ ప్రాంతం గంజి మార్కెట్‌లో తాగునీటి వృథా తీవ్ర సమస్యగా మారింది. చారి వాచ్ సెంటర్ సమీపంలో మున్సిపల్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా విలువైన మంచినీరు రోడ్డుమీదే పారిపోతుండటం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. వేసవి వేడి మధ్య తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు నీరు నిర్లక్ష్యంగా వృథా కావడం అధికారుల వైఖరిపై విమర్శలకు దారి తీస్తోంది.

మూడేళ్ల క్రితం రోడ్డు మరమ్మతుల సమయంలో పైప్‌లైన్‌లో లీకేజీ గుర్తించినప్పటికీ, అప్పట్లో చేసిన తాత్కాలిక మరమ్మతులు మాత్రమే కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కొద్ది రోజులకే మళ్లీ పైపులు లీక్ అవుతూ సమస్య తిరిగి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి మరింత దారుణంగా మారింది. లీకేజీ వల్ల రోడ్డంతా నీటితో నిండిపోవడంతో చెరువును తలపించే దృశ్యం నెలకొంది. పాదచారులు జారిపడే ప్రమాదం, వాహనదారులకు ఇబ్బందులు, సమీప దుకాణదారులకు వ్యాపార నష్టం రోజువారీ సమస్యలుగా మారాయి. రద్దీ గంజి మార్కెట్ ప్రాంతంలో రోజుకు రెండుసార్లు నీటి సరఫరా జరగడం వల్ల నీరు నిల్వ ఉండి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. నిల్వ నీటితో దుర్వాసన వ్యాపించడంతో పాటు దోమల పెరుగుదలకూ దారితీస్తోంది. ముఖ్యంగా చిన్న వ్యాపారులు తమ దుకాణాల ముందు బురద నీరు నిల్వ ఉండటంతో కస్టమర్లు తగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు పలుమార్లు 58, 60 డివిజన్ కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించలేదని ఆరోపిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో కాలయాపన చేయడం కాకుండా, పైప్‌లైన్‌ను పూర్తిస్థాయిలో మార్చి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. తాగునీటి సంరక్షణ, ప్రజల ఆరోగ్యం, వ్యాపారాల పరిరక్షణ దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కొత్త పాలకమండలి అయినా స్పందించి, మున్సిపల్ కమిషనర్, మేయర్ తదితరులు వెంటనే చర్యలు చేపట్టి నీటి వృథాను అరికట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని గంజి మార్కెట్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల

# పంపిణీ చేసిన : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**-పేదలకు అండగా కల్యాణలక్ష్మి షాది ముభారక్**




**ఇబ్రహీంపట్నం, మే 06(సామాజిక తెలంగాణ)::**

ఆడబిడ్డల పెళ్లికి ప్రభుత్వం ఇస్తున్న కానుక కల్యాణలక్ష్మి పేదలకు అండగా నిలుస్తున్నదని వారి కుటుంబానికి ధైర్యమే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేశారు. యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 310మంది లబ్ధిదారులకు 3కోట్ల 10లక్షల 35వేల 390 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవలని, జాప్యం లేకుండా నిధులు మంజూరు అవుతున్నట్లు ఆయన తెలిపారు. సంక్షేమం – అభివృద్ధి జోడెద్దుల్లా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మస్కు అనిత శరణం, యాచారం మండల తహశీల్దార్ అయ్యప్ప , ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు , మాజీ వైస్ ఎంపీపీలు గంజి రామకృష్ణ యాదవ్, శ్రీనివాసరెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు , మాజీ సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పీటిసి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యం : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**-గున్ గల్, గడ్డమల్లయ్యగూడెం గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**-కాంగ్రెస్ లో చేరిన గడ్డమల్లయ్యగూడెం సర్పంచ్ మంగజంగయ్య**




**ఇబ్రహీంపట్నం , మే 06((సామాజిక తెలంగాణ):**

.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినా 9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇబ్రహీంపట్నం ప్రాంతం అభివృద్ధిలో వెనకబడిందని నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు . యాచారం మండలం గున్ గల్, గడ్డమల్లయ్యగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. రూ. 1. 20కోట్లతో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గడ్డమల్లయ్యగూడెం సర్పంచ్ మంగాజంగయ్య ఎమ్మెల్యే మల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మల్ రెడ్డి రంగారెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైనందునే ఆయన వెంట నడిచేందుకు సిద్ధమైనట్లు వారు తెలిపారు. రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కావాల్సిన నిధులను అడిగిన వెంటనే మంజూరు చేస్తున్నట్లు చెప్పిన ఎమ్మెల్యే.ప్రజాప్రభుత్వంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యం: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**యాచారం సామాజిక తెలంగాణ న్యూస్ మే 6**

గున్ గల్, గడ్డమల్లయ్యగూడెం గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన కాంగ్రెస్ లో చేరిన గడ్డమల్లయ్యగూడెం సర్పంచ్ మంగజంగయ్య తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినా.... 9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇబ్రహీంపట్నం ప్రాంతం అభివృద్ధిలో వెనకబడిందని..... తన నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. యాచారం మండలం గున్ గల్, గడ్డమల్లయ్యగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. రూ. 1. 20కోట్లతో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గడ్డమల్లయ్యగూడెం సర్పంచ్ మంగాజంగయ్య ఎమ్మెల్యే మల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మల్ రెడ్డి రంగారెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైనందునే ఆయన వెంట

ఎమ్మెల్యేప్రజాప్రభుత్వంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# వాణిజ్య సిలిండర్ ధర తగ్గించాలి

**- ఖాళీ సిలిండర్ లతో రాస్తారోకో**

**- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు డిమాండ్**



సూర్యాపేట/నేరేడుచర్ల/సామాజిక తెలంగాణ న్యూస్/ మే 06

ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే అమాంతంగా పెంచిన వాణిజ్య సిలిండర్ ధర తగ్గించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకోను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు మాట్లాడుతూ...వాణిజ్య సిలిండర్ ధర తగ్గించటం తో పాటు అన్ని మండల కేంద్రాల్లో డీజిల్ పెట్రోలు వంటగ్యాస్ కొరతను నివారించాలని,, రాష్ట్రానికి చెందిన కొంతమంది అవగాహన లేని బిజెపి పార్టీకి చెందినవారు దేశంలో రాష్ట్రంలో చమురుకు వంటగ్యాస్ కు ఎలాంటి కొరత లేదని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని పత్రికల్లో టీవీల్లో సోషల్ మీడియాలో పెట్రోల్ బంకుల ముందు గ్యాస్ ఆఫీసుల ముందు ప్రజలు బారులు తీరి ఉన్న విధానాన్ని కళ్ళు తెరిచి గుర్తించాలని కళ్ళు మూసుకొని పత్రిక ప్రకటనలు ఇవ్వరాదని ఆయన హితవు పలికారు గ్యాస్ కొరత లేదంటూనే బ్లాక్ మార్కెట్లో వాణిజ్య సిలిండర్ ధర 6 వేలకు వంట గ్యాస్ సిలిండర్ 1600 కు అమ్ముతున్న మాట వాస్తవ కాదా అని ఇది బిజెపి పెద్దలకు తెలియదా అని గ్యాస్ కొరత ఉంటే బ్లాక్ లో నుంచి ఎలా లభ్యమవుతుందని బ్లాక్ చేస్తున్నది ఎవరు అమ్మించేది ఎవరు అని ఆయన ప్రశ్నించారు ప్రస్తుతానికి వాణిజ్య సిలిండర్ ధర అమాంతంగా వేయి రూపాయలకు పెంచారని డీజిల్ పై పెట్రోల్ పై వంట గ్యాస్ పై కూడా ధరలు పెంచేందుకు కేంద్రం కసరత్తు చేస్తోందని అందువల్ల దేశ ప్రజలు.... బిజెపి చేస్తున్న ఈ జిత్తులమారి కుయుక్తులను గమనించి బహిరంగగా వ్యతిరేకించాలని మతం పేరుతో దేవుడి పేరుతో సెంటిమెంటు రగిలించి ఎన్నికల్లో లబ్ధి పొందుతూ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి ధారా దత్తం చేస్తూ పేద మధ్యతరగతి వారికి నిత్యజీవితావసర వస్తువులతో పాటు గ్యాస్ పెట్రోల్ డీజిల్ అందుబాటులో కూడా చేస్తున్న ఈ అసమర్ధ పాలనకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం నేర్పాలని ఆయన కోరారు నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు, శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ A లక్ష్మి, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ పడిశాల భిక్షం భరత్ కొండమ్మ అమరారపు ప్రమీల వెంకటమ్మ సరోజన పాల్గొన్నారు.

## నూతన డీజీపీ ఆనంద్ కు శు భాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే



నాగారం, మే 6:-(సామాజిక తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ఐపిఎస్ ని హైదరాబాదులోని డిజిపి ఆఫీసులో మర్యాద పూర్వకంగా బుధవారం కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.
ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ లో కోటి 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే స్టోన్ వాటర్ డ్రైనేజ్ పనులకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేసి వెంటనే పనులు ప్రారంభించేందుకు జైల్ శాఖ డీజీకి సూచించవలసిందిగా ఆయన కోరారు. ఈ పనులు పూర్తయితే స్థానిక ప్రాంతాల్లో వరద నీటి నిల్వ సమస్యలు తగ్గి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డీజీపీకి వివరించారు. అలాగే పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దిష్ట కాలపట్టికలో పనులు పూర్తి చేయడానికి సంబంధిత మున్సిపల్ శాఖ అధికారుల కు సహకరించవలసిందిగా జైళ్ల శాఖ అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు

# గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతున్నారు

**మే 10న తెలంగాణకి వస్తున్న మోడీ రాక ను నిరసిద్దాం.**

తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్న మోడీ చర్యలను ప్రతిఘటిద్దాం . ఈటీ నరసింహ సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి. భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా హైదరాబాద్ జిల్లా సిపిఐ కౌన్సిల్ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డీజిల్ పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ నిరసన ప్రదర్శన కార్యక్రమం సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి హిమాయత్ నగర్ వై జంక్షన్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈటి నరసింహ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అనేక తప్పుడు వాగ్దానాలు చేస్తూ గ్యాస్ సిలిండర్ పెట్రోల్ ధరలు పెంచబోమని ప్రజలను మభ్యపెట్టి ఎన్నికలు అయిపోయిన వెంటనే కమర్షియల్ సిలిండర్ ధరలను ఎన్నడు లేని విధంగా 993 రూపాయలు పెంచడమే కాకుండా గత ఆరు నెలల కాలంలో ఆరుసార్లు పెంచడం జరిగింది. ఉద్యోగాలు లేక చిన్నచిన్న టీ స్టాల్,టిఫిన్ సెంటర్,హోటల్ లు నడుపుకుంటున్న నిరుద్యోగ యువత పై సిలిండర్ల ధరల ప్రభావము తీవ్రంగా పడింది. అనేక టీ స్టాళ్ళు టిఫిన్ సెంటర్లు మూతపడ్డాయి. హోటల్స్ రెస్టారెంట్లలో సిలిండర్ ధర పెరగడం మూలంగా ఆహార పదార్థాల రేట్లను పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా పరోక్షంగా ప్రజలపై పన్ను వేయడమే కాకుండా దోచుకోవడమే అని అన్నారు. అలాగే పెట్రోల్ బంకులలో డీజిల్ పెట్రోల్ కోసం వాహనాలు పెద్ద ఎత్తున క్యూలో నిల్చున్నాయి ఎక్కడ చూసినా బంకులు నో స్టాక్ బోర్డు లు కనిపిస్తున్న కూడా అలాంటిది ఏమి లేదని కేంద్ర ప్రభుత్వం చెప్పటం ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు మరింతగా పెంచాలని ఆయిల్ సంస్థలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పై ప్రతిపాదనలు పెట్టి ఒత్తిడి చేస్తున్న పరిస్థితిని నెలకొన్నది. కార్పొరేట్ ప్రయోజనాల కోసం దోపిడి వర్గాలకు మరింత లాభాలు చేకూర్చే విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతున్నది. పెట్రోల్ డీజిల్ రేట్లు మరింత పెరిగితే అది సామాన్యులపై ప్రభావమే కాకుండా నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతాయి. పేద ప్రజలు ,మధ్యతరగతి వర్గాలు కుటుంబం గడుపుకోలేని పరిస్థితికి నెట్టబడతారు. ధరలు పెరగడానికి యుద్ధమే కారణమని చెప్తున్న నరేంద్ర మోడీ సర్కార్ యుద్ధం ఎవరి కోసం జరుగుతుంది ఎందుకు ట్రంప్ సర్కారుకు బానిసగా వ్యవహరిస్తుందో ప్రజానీకానికి సమాధానం చెప్పాలని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఇరాన్ తో భారతదేశం సంబంధాలను కలిగి ఉన్నది. వాటిని ధిక్కరిస్తూ అమెరికా ట్రంప్ సర్కార్ కి మోడీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారింది. ప్రపంచంలోనే ఆయిల్ ఉత్పత్తి చేస్తున్న దేశాలపైన ట్రంప్ ఆధిపత్యం చెలాయిస్తూ తన ఆధీనంలోకి తీసుకోవడానికి పన్నుతున్న కుట్రలో భాగమే ఈ యుద్ధం. భారతదేశ పాలకవర్గాలు మన దేశానికి జరుగుతున్న నష్టాన్ని ఇప్పటికైనా గుర్తించి అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు రద్దు చేసుకోవాలని అదేవిధంగా ఇరాన్ తో మంచి సంబంధాలు పెంపొందించుకొని ఆయిల్ సరఫరాకు ఏ రకమైన ఆటంకం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన విదేశాంగ విధానంపై ఉన్నదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మే 10న తెలంగాణకు వస్తున్న సందర్భంగా విభజన హామీలు, తెలంగాణకు రావలసిన నిధులు కేటాయించకపోవడం వంటి విషయాల పై ప్రజలు రోడ్లమీద కొచ్చి తమ నిరసన తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి,జిల్లా కార్యవర్గ సభ్యులు బి వెంకటేశం, నేర్లకంటి శ్రీకాంత్ కాంపల్లి శ్రీనివాస్,మహమ్మద్ సలీం, ఉమర్ ఖాన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు సక్రి బాయి, బాలకృష్ణ,మహమూద్, బొడ్డుపల్లి కిషన్,చైతన్య, హైమద్,అనిల్ కుమార్, గౌస్ భగత్ సింగ్, షబ్బీర్, సుశాంత్, అరుణ్, లతీఫ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు

**విప్లవాభి వందనాలతో**

**స్టాలిన్**

## కీసర సర్కిల్ లో ఉచిత మంచినీటి సరఫరా అమలు చేయాలి

**-హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ ఎస్ డికి వినతిపత్రం**



నాగారం, మే 6:-సామాజిక తెలంగాణ

కీసర సర్కిల్, నాగారం డివిజన్ లలో 20వేల లీటర్ల ఉచిత నీటి సరఫరా పథకాన్ని అమలు చేయాలని హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులకు నాగారం డివిజన్ నాయకులు వినతిపత్రం బుధవారం అందజేసారు. కీసర సర్కిల్, జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వలన కీసర సర్కిల్ మరియు నాగారం డివిజన్ లలో భూగర్భ జలాశయాలు కలుషితమవుతున్నాయని, అలాగే వాతావరణం కూడా కలుషితం అవుతుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కి వివరించారు. ఆమె స్పందిస్తూ జూన్ మొదటి వారంలో ఈ సర్కిలను మరియు డివిజన్లను హెచ్ఎండబ్ల్యుఎస్, ఎస్ డిలో విలీనం చేసుకుంటామని చెప్పారు. అలాగే ఉచిత వాటర్ సరఫరా పథకాన్ని అమలుపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, బి శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, కృష్ణ చారి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మెట్రోలో కేంద్రం భాగస్వామి కావాలి

**-ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టండి**

**- కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విన్నతి**

**-ఇప్పటికే డీపీఆర్‌ను సమర్పించామని వివరణ**


**-ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ కోసమే ప్రభుత్వ ఆధీనంలో ఫేజ్ 1**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం తెలపాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2 సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశంతోనే మెట్రో ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ సులభమవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్టును భారత ప్రభుత్వం - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3 గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-3 కి సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి

**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.**



నాగారం, మే 6:-(సామాజిక తెలంగాణ

కాప్రాలోని మెహర్‌బాబా మీదుగా వెస్టన్ బ్లిస్‌లో సుమారు :46 లక్షల వ్యయంతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) పనులను ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ యూజీడీ ప్రాజెక్ట్ ప్రజారోగ్యానికి, పారిశుధ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు పూర్తి మద్దతు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెస్టన్ బ్లిస్, శివ సాయి కాలనీ, మెహర్‌బాబా, సిల్వర్ క్రెస్ట్ కాలనీల సంఘ సభ్యులు, నివాసితులు, అలాగే బైరీ నవీన్ గౌడ్, బద్రుద్దీన్, ఇంద్రయ్య, గిల్బర్ట్, కృష్ణ గౌడ్, కాశీనాథ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భారత్-వియత్నాం ద్వైపాక్షిక వాణిజ్యం

**-25 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం**

సామాజిక తెలంగాణ
భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలకంలి యుపిఐ వ్యవస్థను వియత్నాం ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌తో త్వరలో అనుసంధానం ప్రధాని నరేంద్ర మోడీ ద్వైపాక్షిక సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాలని భారత్, వియత్నాం నిర్ణయించాయి. ఆర్థిక, రక్షణ సహకారాన్ని మరింత విస్తరించాలని నిశ్చయించాయి. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్న అవగాహనకు వచ్చాయి. ఇరుపక్షాలు 13 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందాలు డిజిటల్ చెల్లింపులు, అరుదైన ఖనిజాలు, ఫార్మాస్యూటికల్స్, విద్య, బ్యాంకింగ్, సంస్కృతితో సహా పలు రంగాలలో లోతైన ద్వైపాక్షిక సంబంధాలకు అవకాశం కల్పిస్తాయి.

## భారత్- వియత్నాం ద్వైపాక్షిక వాణిజ్యం

**-25 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం - భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలకం**

**-యుపిఐ వ్యవస్థను వియత్నాం ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌తో త్వరలో అనుసంధానం- ప్రధాని నరేంద్ర మోడీలి**

సామాజిక తెలంగాణ
న్యూఢిల్లీ: ద్వైపాక్షిక సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాలని భారత్, వియత్నాం నిర్ణయించాయి. ఆర్థిక, రక్షణ సహకారాన్ని మరింత విస్తరించాలని నిశ్చయించాయి. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్న అవగాహనకు వచ్చాయి. ఇరుపక్షాలు 13 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందాలు డిజిటల్ చెల్లింపులు, అరుదైన ఖనిజాలు, ఫార్మాస్యూటికల్స్, విద్య, బ్యాంకింగ్, సంస్కృతితో సహా పలు రంగాలలో లోతైన ద్వైపాక్షిక సంబంధాలకు అవకాశం కల్పిస్తాయి. భారత పర్యటనకు వచ్చిన వియత్నాం అధ్యక్షుడు టో లాం ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త సమావేశంలో మోడీ ప్రసంగించారు. భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. వియత్నాం సహకారంతో ఆసియాన్ దేశాలతో భారత్ సంబంధాలను మరింత విస్తరిస్తామని చెప్పారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు కోసం వియత్నాంతో కలిసి భారత్ పని చేస్తుందని తెలిపారు. పఠాన్‌కోట్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం చేస్తున్న పోరాటంలో అండగా నిలిచినందుకు వియత్నాంకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక అనుసంధానతను పెంపొందించేందుకు రెండు దేశాల కేంద్ర బ్యాంకుల మధ్య సహకారాన్ని బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు మోడీ వెల్లడించారు. ఇందులో భాగంగా యూపీఐ వ్యవస్థను వియత్నాం ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌తో త్వరలో అనుసంధానం చేయనున్నట్లు ప్రధాని వివరించారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 25 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోడీ తెలిపారు. ఇరు దేశాల మధ్య భద్రత సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు వియత్నాం అధ్యక్షుడు టో లాం తెలిపారు. "2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 25 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లేందుకు అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నాం. మన ఔషధ అధికార వర్గాల మధ్య కుదిరిన ఈ అవగాహన ఒప్పందం వియత్నాంలో భారతీయ ఔషధాల లభ్యతను పెంచుతుంది. వియత్నాంకు భారతీయ వ్యవసాయ, మత్స్య, పశు ఉత్పత్తుల ఎగుమతి కూడా సులభతరం కాబోతోంది. "త్వరలోనే భారతదేశపు ద్రాక్ష, దానిమ్మ పండ్లను వియత్నాం రుచి చూస్తుంది, అలాగే మనం వియత్నాం పోమెలో పండ్లను రుచి చూస్తాము. అంతేకాకుండా, ఈ ఏడాది చివరి నాటికి భారత్–ఆసియాన్ వాణిజ్య ఒప్పందాన్ని ఆధునీకరించడానికి అంగీకరించాం. ఇది భారతదేశానికి, అన్ని ఆసియాన్ దేశాలకు మధ్య వాణిజ్యానికి, పెట్టుబడులకు కొత్త ఊపునిస్తుంది. కీలక ఖనిజాలు, అరుదైన భూలోహాలు, ఇంధన సహకారంలో కొత్త కార్యక్రమాలు మన రెండు దేశాల ఆర్థిక భద్రతను, సరఫరా గొలుసు మెరుగుపరుస్తాయి. అనుసంధానం, సామర్థ్య నిర్మాణం మన భాగస్వామ్యానికి ముఖ్యమైన స్తంభాలు. రెండు దేశాల మధ్య విమాన అనుసంధానం నిరంతరం పెరుగుతుండటం చాలా సంతోషంగా ఉంది." అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దక్షిణ చైనా సముద్రంలో చైనా తన సైనిక బలాన్ని పెంచుకుంటున్న విషయం కూడా ఇరుపక్షాల మధ్య జరిగిన ప్రతినిధి బృందం స్థాయి చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కలిసి వచ్చిన వియత్నాం అధ్యక్షుడు లాం, మూడు రోజుల భారత్ పర్యటించనున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆయన దేశంలో చేస్తున్న తొలి అధికారిక పర్యటన ఇది. అంతకుముందు మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం లభించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మరియు ప్రధానమంత్రి మోడీ ఆయనకు స్వాగతం పలికారు. ఢిల్లీకి వచ్చేముందు బిహార్‌లోని బోధ్ గయలోనూ పర్యటించి మహాబోధి ఆలయంలో ప్రార్థనలు చేశారు .

# బోథ్ రాజకీయాల్లో మళ్లీ చక్రం తిప్పుతున్న మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

**-తెలంగాణ రక్షణ సేన పార్టీతో ప్రజల్లోకి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

**-ఉద్యమకారుడిగా గుర్తింపు. అభివృద్ధి పనులతో ఇప్పటికీ ప్రజాదరణ**



ఆదిలాబాద్ మే 6:(సామాజిక తెలంగాణ):
ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మరోసారి చర్చనీయాంశంగా మారారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన, ప్రస్తుతం తెలంగాణ రక్షణ సేన పార్టీ తరఫున ప్రజల్లో చురుకుగా పర్యటిస్తూ రాజకీయంగా మళ్లీ యాక్టివ్ అవుతున్నారు . దశాబ్దకాల సేవలు – ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు
దాదాపు పదేళ్ల పాటు బోథ్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలందించిన రాథోడ్ బాపురావు, తన హయాంలో గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, విద్యా సంస్థల అభివృద్ధి, రైతు సంక్షేమం వంటి అనేక రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల మన్ననలు పొందారు.

**తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమ సమయంలో రాథోడ్ బాపురావు చురుకైన పాత్ర పోషించారు. ఆందోళనలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ఉద్యమకారుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కూడా ప్రజా సమస్యలపై స్పందిస్తూ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.
గ్రామాల్లో పర్యటనలకు ఘన స్వాగతం
ఇటీవల బోథ్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించిన రాథోడ్ బాపురావుకు కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన పార్టీ ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

**యువత, రైతులు, గిరిజన హక్కులపై ఫోకస్**


యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతులకు మద్దతు ధరలు అందించడం, గిరిజన హక్కుల పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు రాథోడ్ బాపురావు వెల్లడించారు .బోథ్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలా రాథోడ్ బాపురావు మళ్లీ రాజకీయంగా చురుకుగా మారడం బోథ్ నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కార్యకర్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తున్న ఆయన, రాబోయే రోజుల్లో కీలక రాజకీయ పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయని స్థానిక రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**"ప్రజల ఆశీర్వాదంతో మరింత సేవ"**

"బోథ్ ప్రజల అభివృద్ధే నా ధ్యేయం. ప్రజల ఆశీర్వాదంతో మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను" అని రాథోడ్ బాపురావు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారాయి .

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష నిర్వహించిన గాంధీ

రంగారెడ్డి జిల్లా బ్యూరో, మే 06 సామాజిక తెలంగాణ :
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి తో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతం మరియు అత్యధిక ట్రాఫిక్ ప్రాంతం అని కాలనీ వాసులు ట్రాఫిక్ ఇబ్బందులకు గురవుతున్నారు అని, లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేస్తే ప్రజలకు మేలు జరుగునని తెలియచేసారు, అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు మరియు ముంబాయి జాతీయ రహదారి (NH 65) BHEL కల్వర్టు నాల నుండి శ్రీ దేవి థియేటర్ రోడ్డు కు కలిపే లింక్ రోడ్డు పనులను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని, ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినది. ఈ లింక్ రోడ్లు పూర్తి



చేయడం వలన ప్రజలకు ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని తెలియచేసారు .చందానగర్ మరియు బొటానికల్ గార్డెన్ వద్ద రోడ్డు ప్రమాదల నివారణ కై ప్రథమ ప్రాధాన్యత గా ఫూట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని , ఫూట్ ఓవర్ బ్రిడ్జి లు చేపడితే రోడ్డు దాటే వృద్దలకు, విద్యార్థులకు, ప్రజలకు, పాదచారులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అని గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినది. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. చెరువుల సుందరికరణ చేపట్టాలని పటేల్ చెరువు, గంగారాం చెరువు, అలీ తలాబ్ చెరువు, చాకలి వాని చెరువు, గోపి చెరువులను సుందరికరణ చేసి అభివృద్ధి చేయాలని ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, గుర్రపు డెక్క తొలగించాలని,రాబోయే వర్షాకాలం లోపు అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ చేపట్టాలని, నాలల పూడిక తీత తీయాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని భవానిపురం నాల విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని తెలియచేసారు. కాలనీ లలో పార్క్ ల అభివృద్ధి పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని తెలియచేసారు. దీని పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి సృజన IAS గారు సానుకూలంగా స్పందించడం జరిగినది

# పంటకోసం ప్రాణం వదిలిన అన్నదాతలు.

**-గోడకూలి నలుగురు రైతుల దుర్మరణం - కల్లాల్లో విషాదం.**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 6, (సామజిక తెలంగాణ),:
అకాల వర్షం నుంచి కల్లాల్లోని వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు వెళ్లిన నలుగురు రైతులు విగతజీవులుగా మారారు. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం కొత్తూరు, గంపలపల్లి గ్రామాల్లో అర్ధరాత్రి ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. భారీ ఈదురు గాలులతో కురిసిన వర్షానికి కల్లాల సమీపంలోని గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో ధాన్యం కాపాడే యత్నంలో ఉన్న 15 మంది రైతుల్లో నలుగురు గోడ కింద చిక్కుకుని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులు గండరపు వెంకటేష్(24), తనుగుల అభిరామ్(22), నిల్కి లచ్చన్న(55), తనుగుల నాగరాజు(50)గా గుర్తించారు."ప్లీజ్ డాడీ... లే డాడీ!" అంటూ మృతుల పిల్లల ఆర్తనాదాలు కలచివేస్తున్నాయి. గత వారం రోజుల్లో పంట కొనుగోలు జాప్యం కారణంగా జిల్లాలో మొత్తం 7 మంది రైతులు మృత్యువాత పడ్డారని తోటి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యపు ధోరణి వల్లే





అన్నదాతలు బలవుతున్నారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిజినెస్

# సీన్ రివర్స్.. బంగారం ధరల తగ్గుదలకు బ్రేక్..

**-ఒక్కసారిగా భారీగా పెరిగిన రేట్లు.. ఎంతంటే..?**

బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి బిగ్ షాక్ తగలింది. గత కొంతకాలంగా నెమ్మదించిన గోల్డ్ రేట్లు.. ఇవాళ ఒక్కసారిగా పుంజుకున్నాయి. ఒకేసారి ధరలు భారీగా పెరిగాయి. దీంతో గత కొద్ది రోజులుగా జరుగుతున్న తగ్గుదలకు బ్రేక్ పడినట్లయింది. పెళ్లిళ్ల సీజన్ క్రమంలో బంగారం కొనాలనుకునేవారికి ఇది మింగుడు పడని విషయంగా మారింది. ఇరాన్-అమెరికా మధ్య మళ్లీ యుద్ధం మొదలైన క్రమంలో ధరలు పెరుగుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. బుధవారం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,310 వద్ద కొనసాగుతోంది. మంగళవారం రూ.1,49,180 వద్ద స్థిరపడగా.. నిన్నటితో పోలిస్తే ఇవాళ రూ.2130 పెరిగాయి. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,38,700 వద్ద ఇప్పుడు కొనసాగుతోండగా.. నిన్న రూ.1,36,750 వద్ద స్థిరపడ్డాయి. నిన్నటితో చూసుకుంటే రూ.1950 పెరిగింది.ఇక విజయవాడ, విశాఖపట్నంలో కూడా అవే ధరలు ఉన్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,280 వద్ద ఉండగా.. నిన్న రూ.1,50,770 వద్ద ఉన్నాయి. ఇవాళ ఒక్కరోజే రూ.2510 పెరిగింది. ఇక 22 క్యారెట్ల ధర



మంగళవారం రూ.1,38,200 వద్ద ఉండగా.. ఇవాళ రూ.1,40,500కి చేరుకుంది. బుధవారం రూ.2300 పెరుగుదల నమోదైంది.దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల ప్యూర్ బంగారం ధర రూ.1,51,440 వద్ద ట్రేడవుతుండగా.. నిన్న రూ.1,49,230 వద్ద స్థిరపడ్డాయి. నిన్నటితో పోల్చుకుంటే రూ.2210 పెరిగింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,38,850 వద్ద కొనసాగుతున్నాయి. బెంగళూరులో 24 క్యారెట్ల రేటు రూ.1,51,310 వద్ద ఉండగా.. 22 క్యారెట్లు రూ.1,38,700 వద్ద కొనసాగుతున్నాయి.అటు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. బెంగళూరులో కిలో వెండి రూ.2.65 లక్షల వద్ద కొనసాగుతుండగా.. నిన్న రూ.2.55 లక్షల వద్ద ఉంది. ఇవాళ కిలో వెండిపై రూ.10 వేలు పెరిగింది. ఇక హైదరాబాద్‌లో కేజీ వెండి రూ.2.70 లక్షలుగా ఉండగా.. నిన్న రూ.2.65 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో వెండిపై రూ.5 వేలు పెరిగింది.

## సెన్సెక్స్ 940 పాయింట్ల పరుగు



**ముంబయి**

: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయన్న సానుకూల వార్తలతో బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా, ఇరాన్ దేశాలు ఒక ఒప్పందానికి చేరువయ్యాయన్న సమాచారంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా 9 శాతం క్షీణించి 100 డాలర్ల మార్కుకు చేరువవటం మార్కెట్‌కు మద్దతునిచ్చింది. దీంతో చివరి గంటలో సెన్సెక్స్ 940 పాయింట్లు ఎగబాకి 77,958కు చేరుకుంది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 298 పాయింట్ల లాభంతో 24,330 వద్ద ముగిసింది. ఈ ఒక్కరోజే ఇన్వెస్టర్ల సంపద సుమారు రూ.6 లక్షల కోట్లు పెరగడం విశేషం. ఇండిగో షేర్లు 6 శాతం మేర దూసుకుపోగా.. ట్రెంట్, ఏషియన్ పెయింట్స్, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మరోవైపు రిలయన్స్, ఎల్అండ్‌టి వంటి దిగ్గజాలు స్వల్ప నష్టాలను చవిచూశాయి. రూపాయి విలువ కూడా 56 పైసలు బలపడి 94.62 వద్ద ముగిసింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 4700 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మొత్తానికి యుద్ధ మేఘాలు తొలగిపోతున్నాయన్న ఆశలు దలాల్ స్ట్రీట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి

## మహీంద్రా రూ.33 డివిడెండ్

**న్యూఢిల్లీ,**

: దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.5,259.91 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,541.85 కోట్ల లాభంతో పోలిస్తే 48.5 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.42,585.67 కోట్ల నుంచి రూ.54,891.55 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. మరోవైపు, 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,97,792.78 కోట్ల ఆదాయంపై రూ.18,621.71 కోట్ల నికర లాభాన్ని




ఆర్జించింది. కంపెనీ బోర్డు సమావేశమై రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకూ రూ.33 తుది డివిడెండ్‌ను ప్రకటించింది.

# వ్యాపారాలు, పెట్టుబడులపై ధోని దృష్టి

క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా పేరుగాంచిన ఎంఎస్ ధోని, రిటైర్మెంట్ తర్వాత తన దృష్టిని పూర్తిగా వ్యాపారాలు, పెట్టుబడులపై కేంద్రీకరించాడు. సాధారణంగా సెలబ్రిటీలు రియల్ ఎస్టేట్ లేదా సినిమా రంగాల్లో పెట్టుబడులు పెడతారు. కానీ, ధోని మాత్రం భవిష్యత్తు ఉన్న స్టార్టప్‌లు, స్టాక్ మార్కెట్ రంగాలను ఎంచుకున్నాడు. ఆయన ఎంచుకున్న కంపెనీలు ఇప్పుడు మల్టీబ్యాగర్లుగా మారి ఇన్వెస్టర్లను ఆశ్చర్యపరుస్తున్నాయి. ముఖ్యంగా డ్రోన్ తయారీ, ఈ-కామర్స్ రంగాల్లో ఆయన చేసిన పెట్టుబడులు ఇప్పుడు భారీ లాభాలను తెచ్చిపెడుతున్నాయి. ధోని పోర్ట్‌ఫోలియోలో అత్యంత కీలకమైనది 'గరుడ ఏరోస్పేస్'. ఈ చెన్నైకి చెందిన డ్రోన్ స్టార్టప్‌లో ధోని కేవలం బ్రాండ్ అంబాసిడర్‌గానే కాకుండా భారీగా పెట్టుబడి పెట్టారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం పెరుగుతున్న తరుణంలో, ఈ కంపెనీ విలువ అనూహ్యంగా పెరిగింది. ధోని సుమారుగా ఒక కోటి రూపాయలకు పైగా ఈ కంపెనీలో ఇన్వెస్ట్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ కంపెనీ ఐపీఓ కి వెళ్లేందుకు సిద్ధమవుతోంది. మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం, ఈ కంపెనీ లిస్టింగ్ అయిన తర్వాత ధోని పెట్టిన పెట్టుబడి పది రెట్లు పెరిగే అవకాశం ఉంది. చిన్న వ్యాపారుల కోసం డిజిటల్ లెడ్జర్ సేవలను అందించే 'ఖాతాబుక్' యాప్‌లో ధోని 2020లో పెట్టుబడి పెట్టాడు. ఈ



సంస్థలో ఆయన వాటా కోట్లాది రూపాయల విలువ చేస్తుంది. అదేవిధంగా, సెకండ్ హ్యాండ్ కార్ల విక్రయ సంస్థ 'కార్స్ 24' లో కూడా ధోని భాగస్వామిగా ఉన్నాడు. కేవలం ప్రచారం కోసమే కాకుండా, కంపెనీ వ్యూహాల్లో కూడా ఆయన భాగస్వామ్యం వహిస్తుంటాడు. ఈ రెండు సంస్థలు ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో అగ్రగామిగా కొనసాగుతుండటంతో ధోని సంపద నిలకడగా పెరుగుతోంది. స్టాక్ మార్కెట్లోకి అరంగేట్రం చేసిన 'డ్రోన్ ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్' షేర్లను ధోని ప్రీ-ఐపీఓ దశలోనే కొనుగోలు చేశాడు. ఆయన సుమారుగా 6,600 షేర్లను ఒక్కో షేరు 54 రూపాయల ధర (మొత్తం రూ. 3,56,400) వద్ద కొనుగోలు చేశాడు. లిస్టింగ్ రోజునే ఈ షేరు ధర 100 రూపాయల మార్కును దాటి ఇన్వెస్టర్లకు బంపర్ లాభాలను ఇచ్చింది. ప్రస్తుతం ఈ షేరు విలువ ధోని కొన్న ధర కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉండటం ఆయన దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహానికి నిదర్శనం. స్టాక్ మార్కెట్ పెట్టుబడులే కాకుండా, రాంచీలోని తన సొంత ఫామ్ హౌస్‌లో ధోని సేంద్రియ వ్యవసాయం చేస్తున్నారు. అక్కడ పండించే కూరగాయలు, పండ్లను విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. దీనికి తోడు 'సెవెన్' (7) అనే బ్రాండ్ ద్వారా దుస్తులు, పాదరక్షల వ్యాపారంలోనూ ఆయన రాణిస్తున్నారు. ఫిట్‌నెస్ రంగంలో 'ధోని స్పోర్ట్స్ ఫిట్' జిమ్‌ల నెట్‌వర్క్ దేశవ్యాప్తంగా విస్తరించి ఉంది.ధోని పెట్టుబడుల సరళిని గమనిస్తే ఆయన ఎప్పుడూ స్వల్పకాలిక లాభాల కోసం వెంపర్లాడరని అర్థమవుతుంది. భవిష్యత్తులో ఏ రంగానికి డిమాండ్ ఉంటుందో ముందే ఊహించి, ఆయా రంగాల్లోని నమ్మకమైన కంపెనీల్లో పెట్టుబడి పెట్టాడు. క్రమశిక్షణ, సహనం, సరైన విశ్లేషణ ఉంటే స్టాక్ మార్కెట్‌లో ఎవరైనా విజయం సాధించవచ్చని ఆయన నిరూపిస్తున్నాడు. ప్రస్తుతం ధోని మొత్తం ఆస్తుల విలువ 1000 కోట్ల రూపాయలు దాటినట్లు అంచనా, అందులో గణనీయమైన భాగం ఇలాంటి స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్ల ద్వారానే సమకూరింది.
..

# పంత్‌ను చూసి నేర్చుకోండి: యువరాజ్ సింగ్

టీమిండియా మాజీ దిగ్గజం యువరాజ్ సింగ్ సోషల్ మీడియా వేదికగా తన శిష్యులపై ఫన్నీగా విరుచుకుపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్ ముంగిట తనకు అండగా నిలిచిన యువీకి రిషబ్ పంత్ ఓ ఖరీదైన గోల్ఫ్ క్లబ్‌ను కానుకగా ఇచ్చాడు. ఈ బహుమతిని అందుకున్న యువీ.. శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ వంటి ఇతర యువ ఆటగాళ్లను ట్యాగ్ చేస్తూ, "కొంచెం సిగ్గు తెచ్చుకోండి.. పంత్‌ను చూసి నేర్చుకోండి" అంటూ సరదాగా ఆటపట్టించాడు. గత కొంతకాలంగా సరైన ఫామ్‌లో లేక టీ20 వరల్డ్ కప్ జట్టులోనూ చోటు దక్కించుకోలేక ఇబ్బంది పడుతున్న రిషబ్ పంత్.. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు యువరాజ్ సింగ్‌ను కలిసి గైడెన్స్ కోరాడు. యువీ తన మెంటల్ స్ట్రెంత్, కాన్ఫిడెన్స్ పెంచడంలో కీలక పాత్ర పోషించారని రిషబ్ పంత్ భావించాడు. అందుకే కృతజ్ఞతగా, రిటైర్మెంట్ తర్వాత గోల్ఫ్ ఆడుతున్న యువీకి గోల్ఫ్ క్లబ్‌ను గిఫ్ట్‌గా పంపాడు. దీనిపై ఒక





నోట్ రాస్తూ.. "ప్రియమైన యువీ పాజీ, మీ సపోర్ట్, గైడెన్స్‌కు ధన్యవాదాలు. గోల్ఫ్ కోర్స్‌లో కలుద్దాం.. లవ్ రిషబ్ పంత్" అని పేర్కొన్నాడు. యువరాజ్ సింగ్ ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. తన పర్యవేక్షణలో శిక్షణ పొందిన మిగతా కుర్రాళ్లపై సెటైర్లు వేశాడు. ముఖ్యంగా శుభ్‌మన్ గిల్‌ను నంబర్ 2 బేషరమ్ అని, అభిషేక్ శర్మను నంబర్ 1 బేషరమ్ అని సరదాగా పిలుస్తూ.. పంత్‌ను చూసి నేర్చుకోవాలని చురకలు అంటించాడు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్, నమన్ ధీర్, అబ్దుల్ సమద్, ప్రియాన్ష్ ఆర్య వంటి ప్లేయర్లను కూడా ఈ పోస్ట్‌లో ట్యాగ్ చేశాడు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. యువరాజ్ సింగ్‌తో శిక్షణ పొందినప్పటికీ.. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో రిషబ్ పంత్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 9 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 204 పరుగులు మాత్రమే చేశాడు. ఆయన సగటు 25.50 కాగా.. స్ట్రైక్ రేట్ 128.30గా ఉంది. రిషబ్ పంత్ వైఫల్యంతో పాటు ఆయన జట్టు కూడా 9 మ్యాచ్‌ల్లో కేవలం 2 విజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. దీంతో ఆ జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించినట్లేనని విశ్లేషకులు చెబుతున్నారు.

# స్పోర్ట్స్

# ఐపీఎల్ 2026 ఫైనల్ అహ్మదాబాద్‌లో.

## రెండు వేదికల్లో ప్లేఆఫ్ మ్యాచ్‌లు




**న్యూఢిల్లీ:**

ఈ యేటి ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు. ప్లే ఆఫ్ గేమ్స్‌కు చెందిన వేదికల వివరాలను కూడా ఇవాళ బీసీసీఐ రిలీజ్ చేసింది. మే 31వ తేదీన .. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లో నిర్వహించనున్నారు. ఇక క్వాలిఫయర్ 1 మ్యాచ్‌ను ధర్మశాలలో, మరో రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌లను న్యూ చండీఘడ్‌లో నిర్వహించనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. 2022, 2023 సీజన్లకు చెందిన ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్‌లో జరిగిన విషయం తెలిసిందే. క్వాలిఫయర్ 1 మ్యాచ్‌ను మే 26వ తేదీన నిర్వహించనున్నారు. లీగ్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఈ మ్యాచ్‌ను ఆడనున్నాయి. ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇక మే 27వ తేదీన మూడు, నాలుగవ స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. న్యూ చండీఘడ్‌లోని కొత్త స్టేడియంలో మ్యాచ్‌ను నిర్వహించనున్నారు. ఇక ఇదే వేదికపై మే 29వ తేదీన క్వాలిఫయర్ 1 మ్యాచ్‌ను నిర్వహిస్తారు

# బర్త్‌డే స్పెషల్..

## శివకార్తికేయన్ 'సియోన్' నుంచి భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్ విడుదల




కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'సియోన్ నుంచి తాజాగా అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే పుట్టినరోజును పురస్కరించుకుని, చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ స్పెషల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో భాగ్యశ్రీ అచ్చమైన గ్రామీణ యువతిగా, నీలి రంగు చుడిదార్ ధరించి, నుదుట కుంకుమ మరియు జడలో మల్లెపూలతో ఎంతో సహజంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆమె చేతిలో నెమలి ఈక పట్టుకుని సీరియస్ లుక్‌తో ఎవరినో హెచ్చరిస్తున్నట్లుగా ఉన్న హావభావాలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. గాజుల దుకాణం నేపథ్యంలో ఉన్న ఈ లుక్ చూస్తుంటే ఇది పక్కా విలేజ్ బ్యాక్‌డ్రాప్ మాస్ ఎంటర్‌టైనర్ అని స్పష్టమవుతోంది.లెజెండరీ నటుడు కమల్ హాసన్ తన సొంత బ్యానర్ రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్‌పై ఆర్. మహేంద్రన్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టార్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం శివకార్తికేయన్ కెరీర్‌లో మరో విభిన్నమైన ప్రయత్నంగా నిలవనుంది. తెలుగులో 'మిస్టర్ బచ్చన్' సినిమాతో గుర్తింపు పొందిన భాగ్యశ్రీ బోర్సేకు ఇది కోలీవుడ్‌లో భారీ ప్రాజెక్ట్ కాగా, ఈ చిత్రం 2026 అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

## పరువాలు చూపిస్తున్న ఇస్మార్ట్ పోరి..



## ఎల్లమ్మ మూవీలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్



బలగం' వంటి హృదయాన్ని తాకే ఫ్యామిలీ ఎమోషనల్ చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన దర్శకుడు వేణు యెల్దండి తన రెండో సినిమాతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతు న్నారు. 'ఎల్లమ్మ' అనే ప్రత్యేకమైన టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా హీరోయిన్ ఎంపికపై సాగుతున్న ఉత్కంఠకు ఇప్పుడు తెరపడుతున్నట్లు సమాచారం.తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ సినిమాలో నటనకు అత్యంత ప్రాధాన్యం ఉన్న పాత్ర కోసం దర్శకుడు చాలా జాగ్రత్తగా హీరోయిన్‌ను ఎంపిక చేయాలని భావించారు. ప్రారంభంలో ఈ పాత్ర కోసం సాయి పల్లవిను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. అయితే డేట్స్ సమస్యల కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆ తరువాత కీర్తి సురేష్ పేరు బలంగా వినిపించింది. ఒక దశలో ఆమె ఎంపిక దాదాపు ఖాయమని కూడా ప్రచారం జరిగింది. వీరితో పాటు శృతి హాసన్, భాగ్యశ్రీ బోర్సే, కన్నడ నటి రుక్మిణి వసంత్ పేర్లు కూడా పరిశీలనలోకి వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం 'సీతా రామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ ఈ పాత్రకు దాదాపు ఫైనల్ అయినట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. భావోద్వేగ సన్నివేశాల్లో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునే మృణాల్ ఈ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఇక ఈ చిత్రంలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, ఫేమస్ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. 'పార్శి' అనే శక్తివంతమైన పాత్రలో ఆయన కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో ఆయన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. అంతేకాదు, ఈ చిత్రానికి సంగీతాన్ని కూడా ఆయనే అందిస్తున్నారు. 'ఎల్లమ్మ' సినిమా తెలంగాణ సంప్రదాయాలు, జానపద కళలు, ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన కథగా రూపొందుతోంది. గ్లింప్స్‌లో చూపించిన వేప ఆకులు, పసుపు, కుంకుమ, గజ్జెల శబ్దాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రాన్ని దిల్ రాజు, శిరీష్‌లు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. హీరోయిన్ ఎంపికపై అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే షూటింగ్ పూర్తి స్థాయిలో ప్రారంభం కానుంది. తెలుగుతో పాటు ఇతర దక్షిణాది భాషల్లోనూ పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.



## ఆ హీరో నన్ను బలవంతం చేస్తే చెంప మీద కొట్టా.!.

ఇటీవల కాలంలో తరచుగా మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు ఎక్కువగా వార్తలలో ఉంటున్నాయి. పోలీసులు ఎన్నిచట్టాలు తీసుకొచ్చిన కూడా కామాంధులు మాత్రం మారడంలేదు. ఇక సినిమారంగంలో వేధింపుల అంశం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చాలా మంది హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు చాన్స్ లు దొరకాలంటే వేధింపులను ఎదుర్కొవాల్సిందే అన్నట్లు సిట్యూవేషన్ తయారైంది. చాలా మంది హీరోయిన్లు తమ కెరీర్ లో ఎదుర్కొన్న అనేక వేధింపుల ఘటనలను పబ్లిక్ గాచెప్పుకుని బాధపడ్డారు. కొంతమంది పరువు పోతుందని తమకు జరిగిన అన్యాయంను మౌనంగా భరించిన వారు కూడా ఉన్నారు. మొత్తంగా కొన్ని చోట్ల హీరోలు, డైరెక్టర్ లు పడక పంచుకుంటే లేదా షూటింగ్ సమయంలో హీరోయిన్లతో అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలు కొకొల్లలు. తాజాగా..స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తననై ఒక పాన్ ఇండియా హీరో వేధింపులకు పాల్పడ్డాడని చెప్పడం పెద్ద దుమారంగా మారింది. పూజా హెగ్డే ఒకప్పుడు ముకుంద , దువ్వాడ జగన్నాథం, అరవింత సమేత వీర రాఘవ, అల వైకుంఠ పురం, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, రాధే శ్యామ్ , ఆచార్య వంటి మూవీస్ లలో అగ్రహీరోలతో నటించిన విషయం తెలిసిందే. అదే విధంగా కూలీ, రెట్రోల్లో కూడా నటించింది. ఇదిలా ఉండగా ఇటీవల గతంలో లాగా పూజా హెగ్డే హిట్ సినిమాలతో ఫామ్ లో లేరని చెప్పుకోవచ్చు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పూజా హెగ్డే చేసిన కామెంట్స్ ఇండస్ట్రీలో రచ్చగా మారాయి. కొన్ని నెలల క్రితం ఒక పాన్ ఇండియా మూవీలో నటించానని, అప్పుడు షూటింగ్ బ్రేక్ సమయంలో హీరో డైరెక్ట్ గా తన కారవాన్ లోకి వచ్చాడన్నారు. ఎలాంటి అనుమతి తీసుకోకుండానే రావడమే కాకుండా.. ముట్టుకోవడానికి కూడా ప్రయత్నించాడని చెప్పింది. అతడ్ని చూడగానే షాక్ అయ్యానని, వెళ్లిపోమ్మని చెప్పిన వినలేదని, అసభ్యంగా ప్రవర్తించడంతో అతడ్ని చెంపదెబ్బ కొట్టినట్లు పూజా హెగ్డే షాకింగ్ నిజంను రివీల్ చేసింది. అతడ్ని కొట్టగానే సీరియస్ గా బైటకు వెళ్లిపోయాడని ఆతర్వాత నాతో మాట్లాడలేదని పూజా చెప్పుకొచ్చింది. ఆ తర్వాత మూవీలోని సీన్లన్ని తన డూప్ పెట్టిషూటింగ్ లను పూర్తి చేశారని తనకు ఎదురైన చేదు అనుభవంను పూజా హెగ్డే బైటపెట్టింది. ప్రస్తుతం పూజా హెగ్డే చేసిన వ్యాఖ్యలు నెట్టింట దుమారంగా మారాయి. అసలు పూజా హెగ్డే తో చెంపదెబ్బలు తిన్న ఆ పాన్ ఇండియా హీరో ఎవరని అభిమానులు పూజాకు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తంగా పాన్ ఇండియా హీరో అంటూ ఒక హింట్ అయితే ఇచ్చిందని, దీన్నిబట్టి కొంత మంది పేర్లను నెటిజన్లు వైరల్ చేస్తున్నారు. మొత్తంగా పూజా హెగ్డే కామెంట్స్ ఇండస్ట్రీలో మరోసారి క్యాస్టింగ్ కౌచ్ అంశం మరోసారి తెరమీదకు వచ్చింది.

## లెనిన్ మూవీలో భాగ్యశ్రీ లుక్ విడుదల




'లెనిన్'లో అఖిల్‌తో కలిసి సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ఓ స్పెషల్ పోస్టర్‌తో ఆమెకు శు భాకాంక్షలు తెలిపింది. ఈ సినిమాలో ఆమె భారతి అనే పాత్రలో అలరించనున్నారు. తాజాగా పంచుకున్న పోస్టర్‌లో ఆమె పౌరాణిక లుక్‌లో రాచరికపు దుస్తులు, భారీ ఆభరణాలు ధరించి కనిపించారు. తీక్షణమైన చూపులతో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే ఆమె పాత్ర చాలా శక్తిమంతంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఈ సినిమా వాయిదా పడనుందంటూ వార్తలు రాగా నాగార్జున తన పోస్ట్‌తో వాటిని ఖండించారు. అనుకున్న తేదీ ప్రకారం జూన్ 26న ఈ సినిమా విడుదల కానున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో కొత్త అఖిల్‌ను చూస్తారని హామీ ఇచ్చారు. తాను ఫస్ట్ కట్ చూశానని అది చూశాకే నమ్మకంతో చెబుతున్నానన్నారు. చిత్తూరు నేపథ్యంలో సాగే కథ ఇది. బలమైన భావోద్వేగాలు, ఆసక్తిని రేకెత్తించే కథనంతో ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచేలా 'లెనిన్' చిత్రం రూపుదిద్దుకొంటోంది.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com